ANDHRA JYOTI VIJAYAWADA. Regd, No. H 543

ఉదయం ★★★ Telephone 4343

కనుపించుటలేదు

ముప్పా కొండలరావు వయస్సు 26 సంవత్సరాలు. సివియర్ ఫైనల్ మెడికల్ స్టూడెంట్, కాకినాడ. నీవు కనుపించనప్పటి నుండి తల్లి దండ్రులు నీ గురించి ఆందోళన పడుచున్నారు. గతాన్ని మరచిపోయి నీవు వెంటనే తిరిగి రావలయును.

ముప్పా నారాయణరావు
ఫోన్: నెం. 3167
పాపయ్య స్ట్రీట్, గాంధీనగర్, విజయవాడ - 3.

STATE INFORMATION CENTRE ANDHRA PRADESH HYDERABAD

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

121653



సంపుటి 12 :: సంచిక 45 | విజయవాడ, ఆగస్టు 14, 1971 శనివారం | 6 పేజీలు 15 పైసలు

బడ్జెట్ సమావేశం తరువాత రాష్ట్ర నాయకత్వంలో మార్పు

తెలంగాణా సమస్యపై ఇప్పటికప్పుడే ప్రధాని నిర్ణయం గైకొనటం డాక్టర్ చెన్నారెడ్డి వెల్లడి

అయితే, శ్రీమతి గాంధి "తీర్పు" వెల్లడించడానికి కొంత వ్యవధి పట్టవచ్చునట

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 13— తెలంగాణా సమస్యపై ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఒక నిర్ణయం చేశారని, దానిని రెండుపక్షాల వారికి తెలియజేశారని ప్రజాసమితి చెయిర్మన్ డాక్టర్ ఎం. చెన్నారెడ్డి వెల్లడించారు.

మార్పుకు సిద్ధం కావడానికి ముఖ్యమంత్రికి మరికొంత వ్యవధినిచ్చే నిమిత్తం ప్రధాని తమ నిర్ణయాన్ని ఇంకా బహిర్గతం చేయలేదని డాక్టర్ రెడ్డి పత్రికా విలేకరులతో చెప్పారు.

అయితే రాష్ట్ర లెజిస్లేచర్ సమావేశం నవంబరులో ముగిసేలోపున నాయకత్వంలో మార్పు జరగకపోవచ్చునని ఆయనన్నారు.

"తీర్పు" ఇప్పటికే ప్రకటింపబడింది, కనుక తాను తిరిగి ఢిల్లీ వెళ్ళవలసిన అవసరం లేదని డాక్టర్ రెడ్డి ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు. తీర్పును అమలు జరపడానికి నెలల వ్యవధి పట్టదని వారాలలోనే జరుగుతుందని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో ఎన్నికలున్న పరిణామాలలో ప్రజాసమితి నిమిత్తమాత్రంగా వుండజాలదని. ప్రభుత్వ కార్యకలాపాలలో చురుకుగా పాలొనవలసివున్నదని డాక్టర్ రెడ్డి చెప్పారు.

శరణార్థుల బాధ్యత

ఒక్కొక్క ఊరికి ఒక కుటుంబం వంతున తమ ప్రాంతంలో వి ప్రజలు అయిదువేల మంది బంగ్లాదేశ్ శరణార్థులకు పోషణ కల్పింప గలరని తాను ప్రధానికి సూచించినట్టు చెన్నారెడ్డి చెప్పారు.

ఈ మేరకు తాను ప్రధానికి ఒక లేఖ వ్రాశానని ఆయన చెప్పారు.

బంగ్లాదేశ్ సమస్యపై నగరంలోని ముస్లిం జనాభాలో అపార్థాలు ఏర్పడకుండా నిరోధించే నిమిత్తం ఆగస్టు 28 వ తేదీన ప్రజాసమితి నగరంలో సామూహిక ప్రదర్శనలు నిర్వహించగలదని ఆయన చెప్పారు.

మొత్తం 61 లక్షల రూపాయలు ఖర్చు కాగల సముద్రపు కోత నివారణ పథకాలు రెండింటిని కేరళ ప్రభుత్వం మంజూరు చేసింది.

మార్పిడికాలంలో హాజీ సంస్థానాధీశులకు అలవెన్సులు

ప్రధానితో చర్చలకు బరోడా మహారాజు యోచన

న్యూఢిల్లీ, ఆగస్టు 13— ప్రివీపర్సులను బదులు మార్పిడి కాలంలో తమకు ఇవ్వదలచిన అలవెన్సుల సమస్యను గురించి ప్రధానితో త్వరలో చర్చించాలని భావిస్తున్నట్టు మాజీ సంస్థానాధీశుల సంఘం అధ్యక్షుడు బరోడా మహారాజా వేడిక్కడి చెప్పారు.

ఈ విషయమై చర్చలకు ఏర్పాటు చేసిన మాజీ సంస్థానాధీశుల సంఘం సమావేశాన్ని కూడా ఆయన రేపు ఏర్పాటు చేస్తారు. ఈ సంఘంలో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన మాజీ సంస్థానాధీశులు పలువురు వున్నారు.

మార్పిడి కాలంలో తమకు ఇచ్చే అలవెన్సుల గురించి ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్‌తో ఆయన చర్చలు జరిపినట్టు తెలుస్తున్నది.

"బంగ్లా సమస్యపై అమెరికా పాక్‌ను సమర్థించదు"

సెనేటర్ పెర్సీ ప్రకటన

షిల్లాంగ్, ఆగస్టు 13— తూర్పు బెంగాల్‌లో జరుగుతున్న సంఘటనలపై, అమెరికా, పాకిస్తాన్ సైనిక ప్రభుత్వాన్ని ఏ మాత్రం సమర్థించదని సెనేటర్ చార్లస్ హెచ్ పెర్సీ చెప్పారు.

నిన్న ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ తూర్పుబెంగాల్ సమస్యకు అందరికీ ఆమోదయోగ్యమైనదా ఇకేదు పరిష్కారం జరగాలని, దీని వల్ల శరణార్థులు వీలైనంత త్వరగా స్వదేశం వెళ్ళడానికి అవకాశం ఏర్పడాలని ఆయన అన్నారు.

ప్రస్తుతం పాకిస్తాన్‌కు భారీ ఎత్తున అయుధ సహాయం చేస్తున్న ప్రధాన దేశం అమెరికా అని ఇండియాలో ఏర్పడిన భావం పూర్తిగా అసత్యం అని ఆయన అన్నారు.

లారిని నిలిపివేసి 113 బస్తాల బియ్యం దోపిడీ

చింతలపూడి వద్ద సంఘటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 13—పశ్చిమ గోదావరిజిల్లా చింతలపూడి శివార్లలో ఆగస్టు ఎడవ తేదీ రాత్రి 113 బస్తాల ధాన్యంతో వున్న ఒక లారీని నిలిపివేసి మొత్తం ధాన్యం దోచుకున్నారని పోలీస్ కేంద్ర కార్యాలయానికి అందిన సమాచారం వల్ల తెలుస్తున్నది.

దుండగులు రోడ్డుపై అవరోధాలు కల్పించి లారీని ఆపి, డ్రైవర్‌ను బెదిరించి ఈ దుశ్చర్య జరిపారని తెలుస్తున్నది.

సంఘటనపై దర్యాప్తు ప్రారంభించిన చింతలపూడి పోలీసులు 21 మందిని అరెస్టు చేశారు. 105 బస్తాల ధాన్యం స్వాధీనం చేసుకున్నారు.

వరిశ్రమల లైసెన్సింగ్ విధానాన్ని మార్చాలని కేంద్రాన్ని కేరళ ప్రభుత్వం కోరినట్టు మంత్రి శ్రీ బలరామ్ అసెంబ్లీలో తెలియజేశారు.

లోకం తీరు

"బ్రహ్మానందరెడ్డి బియ్యంతో భోజనమెంత? తిమ్మారెడ్డి బియ్యంతో భోజనమెంత? అని మా ప్రాణం తీస్తారేమిటిసార్?"

ఉత్తర కలకత్తాలో మూకుమ్మడి హత్యలు

తొమ్మిదిశవాలు కన్పించినవట

కలకత్తా ఆగస్టు 13 — ఉత్తర కలకత్తా కాన్సిపూర్‌లో మూకుమ్మడిగా జరిగిన హత్యాకాండలో తొమ్మిదిమంది విహతులైనట్టు పోలీసుల సమాచారంవల్ల తెలుస్తున్నది.

వివిధ ప్రాంతాలలో నాలు శవాలను కనుగొన్నారు. హుగ్లీ నదిలోనుంచి అయిదు శవాలు కన్పించాయి శరీరాలమీద తుపాకి తూటాల గుర్తులు వున్నాయి.

కలకత్తాలో బంగ్లాదేశ్ శరణార్థుల శిబిరాన్ని సెనెటర్ ఎడ్వర్డ్ కెనెడీ సందర్శించినప్పటి చిత్రం

ఇండో-సోవియెట్ మైత్రి ఒప్పందానికి రెండు దేశాల ధ్రువీకరణ

భారత రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి ఆమోదముద: త్వరలో మాస్కోతో పత్రాల మార్పిడి

న్యూఢిల్లీ ఆగస్టు 13— ఇండియా, సోవియెట్ యూనియన్‌లు తొమ్మిదవ తేదీన సంతకాలు చేసిన శాంతి, మైత్రి, సహకార ఒప్పందాన్ని రెండు దేశాలు ధ్రువపరచాయి.

ఆ ఒప్పందాన్ని సుప్రీం సోవియెట్ (పార్లమెంటు) ఆగస్టు 11 వ తేదీన ధ్రువపరచగా, భారత ప్రభుత్వం కూడా అదే రోజున ధ్రువీకరించింది. లోకసభ దానిని ధ్రువీకరించిన 24 గంటలలోపుగా దానిపై రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి సంతకంచేశారు.

ఇక ఈ ఒప్పందం అమలులోకి రావాలంటే దాని ధ్రువీకరణ పత్రాలను రెండు దేశాలు పరస్పరం మార్చుకొనవలసివుంది.

ఈ ఒప్పందంపై సంతకాలు జరిగిన నెల రోజులలో ధ్రువీకరణ పత్రాలను మాస్కోలో మార్పిడి చేసుకొనాలని దానిలో పేర్కొన్నారు.

ఈ ఒప్పందాన్ని ఇంత త్వరితగతిని ధ్రువీకరించడాన్ని పరిశీలిస్తే, ఇది అమలులోకి రావడానికి అవసరమైన మిగతా కార్యక్రమం కూడా ఎట్టి జాప్యం లేకుండా పూర్తి కాగలదని అనుకుంటున్నారు.

భారత రాష్ట్రపతి ఆమోదముద్ర

ఇండియా, సోవియెట్ యూనియన్‌ల మధ్య కుదిరిన శాంతి, మైత్రి, సహకార ఒప్పందంపై రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి సంతకం చేశారు. దీనిపై ఆగస్టు 11 వ తేదీన ఆయన సంతకం చేశారు.

సుప్రీం సోవియెట్ ధ్రువీకరణ

ఈ ఒప్పందంపై సంతకాలు జరిగిన 24 గంటలలోపుగా సోవియెట్ మంత్రి మండలి దాన్ని ఆమోదించి, సుప్రీం సోవియెట్‌కు సమర్పించగా. 11వ తేదీన దాన్ని సుప్రీం సోవియెట్ ధ్రువీకరించింది.

దౌత్య పరిశీలకుల సంతృప్తి

ఇండో-సోవియెట్ మైత్రి ఒప్పందం ధ్రువీకరణ త్వరితగతిని జరగడంవల్ల మాస్కోలోని దౌత్య పరిశీలకులు సంతృప్తి వ్యక్తం చేశారు.

అంతేగాకుండా ఈ ఒప్పందాన్ని సంప్రదాయానికి విరుద్ధంగా సోవియెట్ పత్రికలు పూర్తిగా ప్రచురించడం, దీనికి సోవియెట్ ప్రభుత్వం ఇస్తున్న ప్రాముఖ్యాన్ని తెలియజేస్తున్నారని కూడా పరిశీలకులు చెబుతున్నారు.

సింహళం ప్రభుత్వం పరిశీలిస్తున్నదట

కొలంబో, ఆగస్టు 13— ఢిల్లీలో ఇటీవల కుదిరిన ఇండో-సోవియెట్ మైత్రి ఒప్పందంవల్ల ఉత్పన్నమైన పరిస్థితిని సింహళం ప్రభుత్వం జాగ్రత్తగా గమనిస్తున్నది.

ఈ విషయమై వ్యాఖ్యానించవలసిందిగా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధిని కోరగా, అందుకు ఆయన నిరాకరించారు.

మౌలానా భాషానీ హర్షం

ఇండో-సోవియెట్ మైత్రి ఒప్పందం ఈ ప్రాంతంలో యుద్ధ ఉద్రిక్తతను తగ్గించగలదని పేర్కొంటూ, ఈ ఒప్పందంవల్ల నేషనల్ అవామీ పార్టీ నాయకుడు మౌలానా భాషానీ హర్షం వెలిబుచ్చింది.

'ఆసియాలో శాంతికి దోహదకారి'

గ్రోమికో ప్రకటన

మాస్కో, ఆగస్టు 13 — సోవియెట్ యూనియన్, ఇండియాల మధ్య కుదిరిన శాంతి ఒప్పందం ఆసియాలోను, మిగతా ప్రపంచంలోను సుస్థిర శాంతికి తోడ్పడగలదని సోవియెట్ ఉపజాతీయ మంత్రి ఆండ్రీ గ్రోమికో నిన్న ఇక్కడ చెప్పారు.

ఇండియాలో అయిదు రోజులు పర్యటించి తిరిగి వచ్చిన తరువాత పత్రికల వారితో మాట్లాడుతూ, ఇండియాలో తన పర్యటన మంచి ఫలితాలు ఇచ్చినదని అన్నారు.

ప్రపంచ శాంతిసంఘం వ్యాఖ్య

ఇండో-సోవియెట్ మైత్రి ఒప్పందంవల్ల ప్రపంచశాంతి సమితి హర్షం వెలిబుచ్చింది.

ఈ ఒప్పందం కుదుర్చుకొన్నందుకు భారత, సోవియెట్ ప్రభుత్వాలను అభినందిస్తూ ప్రపంచ శాంతి సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ రమేష్‌చంద్ర సందేశాలు పంపారు.

బంగ్లాదేశ్‌లో విముక్తి సేనల దాడుల పరంపర

ముజిబ్‌నగర్, ఆగస్టు 13 — స్వాతంత్ర్య యోధులు తెరపిలేకుండా దాడులు జరపడంతో బంగ్లాదేశ్‌లోని వివిధ రంగాలలో కమ్యూనికేషన్లు పూర్తిగా విచ్ఛిన్నమైనట్టు ఇక్కడకు అందుతున్న విశ్వసనీయ సమాచారంవల్ల తెలుస్తున్నది.

పాక్‌కు మూడుకోట్ల మేరకు అమెరికా ఆయుధాలు

అంక్షలతో నిమిత్తం లేకుండా సప్లయిచేసే అవకాశం కలదని వాషింగ్టన్ ప్రతినిధి వెల్లడి

వాషింగ్టన్, ఆగస్టు 13— ఆయుధాల సప్లయి మీద కడచిన మార్చిలో ఆంక్షలు విధించినప్పటికి, ఇప్పటికి కూడా పాకిస్తాన్‌కు మూడు కోట్ల రూపాయల విలువగల సైనిక సామగ్రి, విడిభాగాలను సప్లయి చేయవచ్చునని అమెరికా విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిన్న ప్రకటించింది.

అమెరికా కొత్తగా ప్రవేశపెట్టిన ఆయుధ సహాయ విధానం రద్దు అవుతున్నట్టు ప్రకటించడానికి ముందుగానే పాకిస్తాన్‌కు ఆయుధాలను ప్రయివేట్ సప్లయర్స్‌కు ఎగుమతి చేసే లైసెన్సింద ఏంపవచ్చునని ప్రతినిధి మెక్‌లాస్కీ పేర్కొన్నారు.

పాకిస్తాన్‌కు ఆయుధ సహాయాన్ని కొనసాగించడం కాంగ్రెసులో కొందరు సభ్యుల విమర్శలకు గురైంది.

ప్రస్తుతం రవాణాలో వున్న ఆయుధాల వివరాలను వివరించడంలో ఎటువంటి సామగ్రి సరఫరా అవుతున్నదో చెప్పడానికి ఆయన నిరాకరించారు.

"రవాణా కార్యక్రమాలు రద్దు చేస్తే సంవత్సరం మార్చి 22 వ తేదీకి గా పూర్తికావాలని నాకు ఆదేశం వచ్చింది అని"మెక్‌లాస్కీ చెప్పారు.

పాకిస్తాన్‌కు రవాణా అవుతున్న ఆయుధాల విలువ 11 కోట్ల 25 లక్షల రూపాయలు వుండగలదని కడచిన నెలలో అధికారులు అంచనావేశారు.

ఈ మొత్తానికి నిన్న ప్రకటించిన మూడు కోటి రూపాయలకు ఇంతే వ్యత్యాసం వున్నది కనుక అప్పటినుంచి లేదా విలువగల ఆయుధాలను సప్లయి చేసినట్టు కాదని కూడా వివరించారు.

ఆగస్టు వరకు 850 లక్షల సహాయం

ఆగస్టు రెండవవారం వరకు అమెరికా ముఖ్యమంత్రి శ్రీ వై. బ్రహ్మానందరెడ్డికి 8 కోటి 50 లక్షల రూపాయల విలువగల ఉచితం ఇక్కడ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కలుసుకొని అయుధాలు సప్లయి చేసినట్లు అయన నిన్న ప్రకటించారు.

పాకిస్తానులో ఇండియా కొత్త హైకమిషనర్

శ్రీ జె. కె. అటల్ నియామకం సంభవం

న్యూఢిల్లీ, ఆగస్టు 13— రాయబారిగా భారత రాయబారిగా వున్న శ్రీ జె. కె. అటల్ పాకిస్తాన్‌లో ఇండియా కొత్త హైకమిషనర్‌గా నియమితులు కానున్నారు.

ఈ స్థానంలో పనిచేసిన శ్రీ బి. కె. ఆచార్య క్రిందటి మే నెలారంభంలో పదవి విరమణ చేశారు.

శ్రీ అటల్ దౌత్యరంగంలో సుప్రసిద్ధులు పొందిన వ్యక్తి. ఈయన వివిధదేశాలలోని భారత దౌత్యకార్యాలయాలలో ప్రధానాధికారిగా పనిచేశారు. యుగోస్లావియాలో భారత రాయబారిగా పనిచేసిన తర్వాత రోమ్ వెళ్ళారు.

శ్రీ అటల్ పాకిస్తాన్‌లో కార్యభారాన్ని నియమితులు కావడం ఇది రెండవ పర్యాయం. ఈయన మొదట సంవత్సరాలపాటు అత్యున్నత డిప్యూటీ హైకమిషనర్‌గా వ్యవహరించారు.

రాష్ట్రపతి శ్రీ గిరితో ముఖ్యమంత్రి సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 13— ఆంధ్రప్రదేశ్ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కలుసుకొని ఆయనతో దాదాపు 15 నిమిషాలసేపు చర్చలు జరిపారు.



శ్రీనివాసునికిజరిగే విశ్వకళ్యాణవైభవం చూచిన సమస్త శుభములు జరుగును
శ్రీ వేంకటేశ్వర వైభవంలో స్వామివారి కళ్యాణోత్సవ దృశ్యం కొంచెం తరించండి

తిరుమల తిరుపతి దేవస్థానం సమర్పించు
శ్రీవేంకటేశ్వర వైభవం
చూచి తరించండి!
లక్ష్మీ ఫిలింస్

"మీ అక్కయ్య హంతకుడు కొడుకుని ప్రేమించింది! నువ్వు హంతకుణ్ణే ప్రేమించి వుంటావు! ఆహా ఇద్దరూ రత్నాలు!"

నినూతన పాత్రలో S.V. రంగారావు అపూర్వనటన చూడండి!

అనురాధ నిర్మాత శ్రీ ఎన్. ప్రకాశ్ రావు
అనురాధ
కుటుంబసమేతంగా చూడతగిన చిత్రం

ఆంధ్రజ్యోతి
దిన పత్రిక
స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సంచిక

25 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా "ఆంధ్రజ్యోతి" ఆగస్టు 15 వ తేదీన ప్రత్యేక వ్యాసాలతో, చిత్రాలతో, కవితలతో ప్రత్యేక సంచికగా వెలువడుతుంది. 18 పేజీలు 20 పైసలు.

మేనేజర్,
"ఆంధ్రజ్యోతి"

అదృష్ట జాతకుడు
ఎవరనుకున్నావు ఏమనుకున్నావు నాదెబ్బంటే సోలకొండ అబ్బో అబ్బో హడత!
నిర్మాత-దర్శకుడు: కె. హేమాంబరధరరావు
సంగీతం: టి. చలపతిరావు

NAVRANG
త్వరలో తెరపై
Geetha

చుండి రంగనాయకులు కళాశాల
చిలకలూరిపేట — గుంటూరు జిల్లా

మొదటి సంవత్సరము బి.ఎ., బి.కామ్., బి.యస్సి. (సివిక్స్, బోటనీ, మెయిన్స్‌లో) డిగ్రీ కోర్సులలో ప్రవేశము కొరకువారు, ఈ కాలేజి ప్రిన్సిపాల్‌లో సంప్రతించవలెను. డిగ్రీ తరగతులలో ఇంగ్లీషు లేక తెలుగు మీడియములో జేరవచ్చును.

సెక్రటరీ & కరస్పాండెంట్.

1971 ఆగస్టు 14 శనివారం
శ్రీ విరోధికృతునామ సంవత్సర శ్రావణ బహుళ నవమి
నవమి: రా॥ 2-13 కృత్తిక: సా॥ 3-45
వర్జ్యం: లేదు

1971 ఆగస్టు 15 ఆదివారం
శ్రీ విరోధికృతు నామ సంవత్సర శ్రావణ బహుళ దశమి
దశమి: రా॥ 1-21 రోహిణి: సా॥ 4-34
వర్జ్యం ఉ॥ 7-32 నుంచి 9-06 వరకు
.. రా॥ 10-02 .. 11-39 ..

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

రహమాన్ విచారణ

పాకిస్తాన్ సైనిక ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం షేక్ ముజిబుర్ రహమాన్ విచారణ బుధవారంనాడు ప్రారంభమై వుండాలి కాని, అది ప్రారంభమైనట్టు ఇంతవరకు అధికారిత్యా ప్రపంచానికి వెల్లడికాలేదు

విచారణను రహస్యంగా జరపడానికి పాకిస్తాన్ నిశ్చయించింది. అది జరుగుతున్నదో లేదో అన్న విషయాన్ని కూడా రహస్యంగా వుంచడానికి పాకిస్తాన్ నిశ్చయించిందేమో తెలియదు

బంగ్లాదేశ్ పట్ల పాకిస్తాన్ జరుపుతున్న అత్యాచారాలకు ఇప్పటికే ప్రపంచంలో సర్వత్రా తీవ్ర నిరసన వ్యక్తమవుతున్నది. ఈ వ్యతిరేకాభిప్రాయాన్ని మరింత రెచ్చగొట్టడం కాగలదని పాకిస్తాన్ సైనిక నియంతలు రహమాన్ విచారణ వార్తను రహస్యంగా వుంచడం జరిగిందేమో కూడా చెప్పలేము.

రహస్యంగా జరిగే విచారణను విచారణగా పరిగణించడానికి వీలులేదు. అట్టి విచారణలో న్యాయం జరిగిందో లేదో ప్రపంచానికి తెలియగల అవకాశం లేదు. ముందు తీర్పు చెప్పి తర్వాత విచారణను నామమాత్రంగా జరిపినా ప్రశ్నించేవారుండరు

రహమాన్‌ను సైనిక న్యాయస్థానం విచారణ చేస్తుందని పాకిస్తాన్ నియంత ప్రకటించాడు. సైనిక నియంతృత్వం క్రింద సైనిక న్యాయస్థానం ఏపాటి న్యాయబుద్ధితో వ్యవహరించగలదో వేరే చెప్పనక్కరలేదు

పైగా, ఇటువంటి సందర్భాలలో అనుసరించవలసిన అన్ని న్యాయధర్మాలను ఉల్లంఘించి పాకిస్తాన్ సైనిక నియంతృత్వం రహమాన్ విచారణ జరపడానికి నిశ్చయించుకున్నది. ఉదాహరణకు రహమాన్ తనకిష్టం వచ్చిన న్యాయవాదిని తన తరపున పెట్టుకొనడానికి యాహ్యాఖాన్ అంగీకరించలేదు. పాకిస్తాన్ పౌరుడినే న్యాయవాదిగా పెట్టుకొనాలని షరతు విధించాడు.

కాని, ప్రస్తుత పరిస్థితులలో రహమాన్ తరపున వాదించడానికి ఏ పాకిస్తానీ న్యాయవాది ముందుకు రాగలడని ఆశించనక్కరలేదు ఒకవేళ ఎవరైనా ముందుకు వచ్చినా నిర్భయంగా, స్వేచ్ఛగా వాదించగలడని కూడా ఆశించనక్కరలేదు. అంతా నామమాత్రపు తతంగంగానే జరుగుతుంది. అందువల్లనే రహమాన్ తనకు న్యాయవాది అక్కరలేదని ప్రకటించినట్టు తెలుస్తున్నది.

రహమాన్ విచారణ ఏ విధంగా జరిగినా దాని పర్యవసానాన్ని ముందుగానే ఊహించవచ్చు. ఆయనను దేశద్రోహిగా నిర్ణయించి మరణదండన విధించడం జరుగుతుంది. ఈ విషయాన్ని సూచనప్రాయంగా యాహ్యాఖాన్ ఇంతకు ముందే వెల్లడించాడు.

ఈ విషాదకర పరిణామాన్ని వారించడం ప్రపంచదేశాల బాధ్యత. ఇది కేవలం పాకిస్తాన్ ఆంతరంగిక వ్యవహారం కాదు. బంగ్లాదేశ్ సంఘటనల ఫలితాలను ఇండియా కూడా—లక్షలాది శరణార్థుల రూపంలో—అనుభవించవలసివస్తున్నది. అందువల్ల ఇది ఇండియాకు కూడా సంబంధించిన సమస్య.

రహమాన్‌కు ప్రాణాపాయం జరగకుండా చూడవలసిందిగా ప్రధాని ఇందిరాగాంధి పెక్కు దేశాలకు విజ్ఞప్తి చేశారు. సమితి ప్రధాన కార్యదర్శి ఉతాంట్‌ను కూడా ఈ విషయంలో తన పలుకుబడిని వినియోగించవలసిందిగా ఇండియా కోరింది. ఈ విజ్ఞప్తి ఫలితంగా అమెరికా ప్రభుత్వం రహమాన్ భవిష్యత్తు విషయంలో తన ఆందోళనను పాకిస్తాన్‌కు తెలియజేయడం జరిగింది కూడా.

బంగ్లాదేశ్ సమస్యకు రాజకీయ పరిష్కార మార్గాన్ని అనుసరించాలని మొన్న ఇండియా, రష్యాలు సంయుక్త ప్రకటనలో కోరాయి. దీనికి సమాధానంగానే కావచ్చు. తాము సైనిక పరిష్కారాన్ని కోరడంలేదని పాకిస్తాన్ ప్రకటించింది. ఒకవంక లక్షలాది బెంగాలీలను దారుణంగా హింసిస్తూ, హత్యాకాండ సాగిస్తూ మరొకవంక తాము సైనిక పరిష్కారాన్ని కోరడంలేదని ప్రకటించడం ఎవరిని నమ్మించడానికో తెలియదు.

బంగ్లాదేశ్‌లో చట్టబద్ధంగా ప్రజలు ఎన్నుకొన్న ప్రజాప్రతినిధులకు అధికారాన్ని అప్పగించినప్పుడే ఈ సమస్యకు రాజకీయ పరిష్కారం లభిస్తుంది. అప్పుడే 70 లక్షల మందికి పైబడిన శరణార్థులు స్వస్థానాలకు మరలిపోవడానికి అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. ఇది తప్ప ఈ సమస్యకు మరొక పరిష్కార మార్గం లేదు.

అలా కాకుండా రహమాన్‌పై అక్రమ విచారణ జరిపి ఆయనకు మరణశిక్ష విధించడమే జరిగితే దాని దుష్ఫలితాలకు పాకిస్తాన్ పూర్తి బాధ్యత వహించవలసి వుంటుంది. బంగ్లాదేశ్‌ను వెంటనే గుర్తించాలని ప్రస్తుతం ఇండియా ప్రభుత్వంపై వస్తున్న వత్తిడి బంగ్లాదేశ్‌ను విముక్తంచేయాలన్న కోర్కెగా మారినా ఆశ్చర్యంలేదు.

సైనిక పరిష్కారాన్ని పాకిస్తాన్ కోరడంలేదట

బంగ్లాదేశ్‌పై సలహాయిచ్చే హక్కు ఇతరులకు లేదని ఇస్లామాబాద్ వాదన

పాక్ విదేశాంగశాఖ ప్రతినిధికి ప్రెస్టో ఆహ్వానం

ఇస్లామాబాద్, ఆగస్టు 13—

బంగ్లాదేశ్ సమస్యకు తాము సైనిక పరిష్కారం కోరడం లేదని పాకిస్తాన్ అధికార ప్రతినిధి నిన్న ఇక్కడ చెప్పారు.

సోవియెట్ విదేశాంగమంత్రి గ్రోమికో భారతనాయకులతో చర్చలు ముగించిన సందర్భంలో విడుదలైన సంయుక్త ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ విదేశాంగశాఖ ప్రతినిధి ఈ విధంగా చెప్పారు.

బంగ్లాదేశ్ సమస్యకు పాకిస్తాన్ సైనిక పరిష్కారం కోరడంలేదు కాబట్టి ఆ సంయుక్త ప్రకటనలో రాజకీయ పరిష్కారం కనుగొనాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేయడం అనవసరమని ఆ ప్రతినిధి చెప్పారు

ఇది పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారమని, అందువల్ల తిరుగుబాటుదారుల విషయంలో ఎలా వ్యవహరించాలో, లేదా శాంతి భద్రతలను ఎలా కాపాడుకోవాలో పాకిస్తాన్‌కు సలహాయిచ్చే హక్కు ఇతర దేశాలకు లేదని ఆయన వాదించారు.

"రాజకీయ కార్యక్రమాన్ని" ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ ఈవరకే ప్రకటించారని, దాన్ని ఇప్పుడు అమలు జరుపుతున్నామని ఆయన అన్నారు.

ఇండియాపై పాక్ విదేశాంగ ప్రతినిధి పెక్కు ఆరోపణలు చేశారు.

"ఇండో - సోవియెట్ మైత్రి ఒప్పందం రక్షణసంధి కాదు"

జకర్తా విమానాశ్రయంలో శ్రీ స్వర్ణసింగ్ స్పష్టీకరణ

జకర్తా, ఆగస్టు 13— ఇండోనీసియాలో మూడు రోజులు పర్యటించడానికి భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ నిన్న రాత్రి ఢిల్లీ నుంచి ఇక్కడకు వచ్చారు.

ఆయనకు విమానాశ్రయంలో ఇండోనీసియా విదేశాంగ మంత్రి శ్రీ ఆదం మాలిక్ స్వాగతం చెప్పారు.

విమానాశ్రయంలో శ్రీ స్వర్ణ సింగ్ మాట్లాడుతూ ఇండో-సోవియెట్ మైత్రి "రక్షణసంధికాని, సైనిక ఒప్పందంకాని" కాదని అన్నారు.

"ఇది ఇండియా అలీన విధానానికి విరుద్ధమైనదికాదు" అని ఆయన అన్నారు. సోవియెట్ యూనియన్ భారతదేశం అలీన విధానాన్ని ఆమోదించినదని కూడా శ్రీ స్వర్ణ సింగ్ చెప్పారు.

"రాజభవనిపై జాతీయ పతాకం మాత్రమే వుండాలి"

మైసూరు ప్రభుత్వానికి కేంద్రం ఆదేశం

బెంగుళూరు, ఆగస్టు 13—ఆగస్టు 15వ తేదీ నుంచి గవర్నరు పతాకంతో సహా ఇతర జెండాలను ఎగురవేయడం మానివేయాలని కేంద్ర ప్రభుత్వం మైసూరు ప్రభుత్వానికి ఆదేశాలు పంపించినట్టు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు చెప్పారు.

ఆగస్టు 15వ తేదీ నుంచి రాజభవన్‌పై జాతీయ పతాకం ఒక్కటే ఎగురుతుంది.

ప్రత్తి, తిండిగింజల నిల్వలపై బుణాలు

రిజర్వుబ్యాంకిచే కొన్ని నిర్బంధాల సడలింపు

బొంబాయి, ఆగస్టు 13—

ప్రత్తి, ఆహార ధాన్యాలు, నూనె గింజలు, శాకతైలాల నిల్వలపై మంజూరుచేసే అప్పుల విషయంలో అమలులోవున్న నిర్బంధాలను సడలించడానికి రిజర్వు బ్యాంకి నిర్ణయించింది.

సప్లయిల పరిస్థితి ఆశాజనకంగా వున్న దృష్ట్యా ఉత్పత్తి, మార్కెటింగ్ అవసరాలకు తగినంత బుణాన్ని మాంజూరు చేయవలసివున్న దృష్ట్యా ఇట్టి చర్య తీసికొన్నట్టు రిజర్వుబ్యాంకి ఒక ప్రకటనలో వివరించింది.

ఆహార ధాన్యాల విషయంలో పెద్ద మార్పులుజరగబోవని, కానిగోధుమనప్లయి, ధరల పరిస్థితిలో గణనీయమైన అభివృద్ధి సాధించిన ఫలితంగా గోధుమ నిల్వలపై మంజూరుచేసే బుణాలపై గరిష్ఠ పరిమితులను తొలగించినట్టు ఈ ప్రకటన పేర్కొన్నది.

వనస్పతి సమేతంగా శాకతైలాలపై అయిల్ మిల్స్‌కు, వనస్పతి ఉత్పత్తిదారులకు ప్రస్తుతం మంజూరు చేస్తున్న అప్పులు గరిష్ఠ పరిమితి నుంచి మినహాయింపును పొందాయి ఈ బుణాలు కాకుండా ఇతర రకాల అడ్వాన్సులపై విధించిన నిర్బంధాలు కొనసాగుతాయి,

హైదరాబాద్‌లో స్వర్గీయ ఖాసా 75 వ జయంతి

శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ శ్రద్ధాంజలి

హైదరాబాద్, ఆగస్టు 13— పత్రికా స్వాతంత్ర్యాన్ని ఆమోదించడం అధికారంలో వున్నవారికి కష్టమైన విషయమని విశ్వవిద్యాలయాల గ్రాంట్సు కమిషన్ మాజీ అధ్యక్షుడు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ నిన్న ఇక్కడ చెప్పారు.

ప్రముఖ జర్నలిస్టు స్వర్గీయ ఖాసా సుబ్బారావు 75 వ జన్మదినోత్సవం సందర్భంగా నిన్న ఇక్కడ సెమినారును ఆవిష్కరిస్తూ, ఆయనతోవిషయంచెప్పారు ప్రభుత్వంయిచ్చే అడ్వర్ టైజ్‌మెంట్లు ప్రభావం వార్తా పత్రికలపై వుంటుందని శ్రీ దేశ్‌ముఖ్ అన్నారు.

ప్రెస్‌కమిషన్ సిఫారసులను ప్రభుత్వం అంగీకరించడంలో ఆలస్యం చేస్తున్నందుకు ఆయన విచారం వెలిబుచ్చారు

అప్పుడప్పుడు పాత్రికేయ హక్కులను కుదించే దాన్యత పార్లమెంటు స్వీకరిస్తున్న దృష్ట్యా, వాటివల్ల కలిగే పరిణామాలను ప్రజలకు జర్నలిస్టులు వివరించి చెప్పవలసిన అవసరం వుందని ఆయన అన్నారు.

శ్రీ ఖాసా స్మృతికి శ్రద్ధాంజలి ఘటించి ఆయన పేరుతో ఒక స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలని సూచించారు.

స్వాతంత్ర్య ద్యమ కాలంలో శ్రీ ఖాసాతో కలసి పనిచేసిన శ్రీమతి దుర్గాబాయిదేశ్‌ముఖ్ మాట్లాడుతూ, సామాన్య మానవుని కోణంలోనుంచి పత్రికలు ప్రతిబింబించాలని చెప్పారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఒక సందేశం పంపించారు. పత్రికలు ధైర్యంగా వ్రాయడమే కాకుండా నిగ్రహంతో వ్యవహరించాలని ఆసందేశంలో కోరారు. పత్రికా స్వాతంత్ర్యాన్ని తాను సమర్థిస్తున్నప్పటికీ, "ఆ స్వాతంత్ర్యాన్ని ప్రజాస్వామ్య విచ్ఛిన్నానికి పాసిస్టు, మతధోరణులను ప్రోత్సహిస్తున్నప్పుడు ప్రభుత్వం ప్రేక్షకుడుగా వుండలేదు" అని శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆ సందేశంలో వివరించారు.

టెలిఫోన్ సౌకర్యాలు పూర్తిగా వినియోగం కాని స్థితి

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 13 — టెలిఫోన్ ఎక్స్ఛేంజీలలో ప్రస్తుతం వున్న టెలిఫోన్ సౌకర్యాలలో 79.5 శాతం మాత్రమే వినియోగించు కోవడం జరుగుతున్నదని. మిగిలిన శాతం వినియోగించు కోలేకపోవడం పబ్లిక్ అకౌంట్స్ కమిటీ విచారం వ్యక్తపరచింది.

లోకసభకు సమర్పించిన నివేదికలో ప్రస్తుతంవున్న అవకాశాలనుబట్టి ఇంకా 1,62,000 కనెక్షన్స్ ఇవ్వవచ్చునని కమిటీ వివరించింది. ఇలా చేయకపోవడంవల్ల 1969-70 సంవత్సరంతో ముగిసిన మూడు సంవత్సరాలలో 46.18 కోట్ల ఆదాయం నష్టమయిందని వివరించారు.

సెక్యులరిజం పరిరక్షణ : ఆర్థికమంత్రి చవాన్ వివరణ

జైపూర్, ఆగస్టు 13—భారతదేశ ప్రజాస్వామ్యానికి సెక్యులరిజం జీవగర్ర అని, మత ప్రమేయంలేని లౌకిక జీవిత విధానాన్ని పరిరక్షించడానికి ఇదివరకే సువ్యవస్థితమైన మతతత్వ ధోరణులను ప్రతిఘటించే నిమిత్తం ప్రజలకు శిక్షణగరపాలని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడిక్కడ స్పష్టీకరించారు.

మతతత్వ ధోరణుల నిర్మూలనకు రాజస్థాన్ ప్రభుత్వం ఏర్పాటుచేసినసభను ప్రారంభిస్తూ అలా అన్నారు.

వాణిజ్య మంత్రి శ్రీ మిశ్రా ఖట్మండూ ఆగమనం

ఖట్మండూ, ఆగస్టు 13 — ఇండియా విదేశ వాణిజ్య మంత్రి శ్రీఎల్. ఎన్. మిశ్రా నిన్న ఇక్కడికి వచ్చారు. ఆయన ఇండో-నేపాలీస్ వాణిజ్యం రవాణా ఒప్పందంపైన సంతకం చేస్తారు.

పాక్ ఉన్నతోద్యోగికి రష్యా ఆహ్వానం

పాకిస్తాన్ విదేశాంగశాఖ అధికారి సుల్తాన్ మహమ్మద్ ఖాన్‌ను సోవియెట్ యూనియన్ సందర్శించవలసిందిగా ఆహ్వానించినట్టు ఇక్కడ విశ్వసనీయవర్గాలద్వారా తెలియవచ్చింది.

ఆయన పర్యటనకు ఇంకా తేదీ నిర్ణయం జరగలేదని. బహుశా ఈ నెలాఖరులో ఈ పర్యటన జరగవచ్చునని అనుకుంటున్నారు.

పాకిస్తాన్ విదేశాంగ శాఖ కార్యదర్శిగా వ్యవహరిస్తున్న సుల్తాన్ మహమ్మద్ ఖాన్‌కు సోవియెట్ ప్రభుత్వం ఆహ్వానం గతవారంలో అందినట్టు తెలుస్తున్నది.

ఆయన క్రెమ్లిన్ నాయకులతో సోవియెట్ - పాకిస్తాన్ సంబంధాలు ఇండో-పాకిస్తాన్ ఉపఖండంలో ఉద్రిక్తతను గురించి చర్చింపగలరని అనుకుంటున్నారు.

సింధు రాష్ట్రంలో అశాంతి : కొత్తగా జైళ్ళ నిర్మాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 13—సింధు రాష్ట్రంలో అశాంతి పెరిగిపోతున్నందువల్ల మరిన్ని జైళ్ళ నిర్మాణాలు సైనిక ప్రభుత్వాధికారులు ప్రారంభించారు.

సెప్టెంబరు అభరునాటికి ఇప్పుడున్న జైళ్ళను విస్తరింపజేయడానికి 6 లక్షల 50 వేల రూపాయిలిచినట్టు కూడా తెలుస్తున్నది.

బంగా సరిహద్దులలో మందుగని ప్రేలి ఇరువురికి గాయాలు

కృష్ణనగర్, ఆగస్టు 13 — నాడియా జిల్లా భాపా పోలీసు స్టేషన్ శివార్లలోగల గోమ్రా వద్ద బంగ్లాదేశ్ సరిహద్దులకు అరు కిలోమీటర్ల దూరంలో గోమ్రా రణఖండ్ రోడ్డు మీద పాకిస్తానీ విద్రోహులు పాతిపెట్టిన ప్రేలుడు వస్తువుల గని ప్రేలిపోయిందువల్ల ఇద్దరు భారతీయులు తీవ్రంగా గాయపడ్డారు.

ఇక్కడకు అందుతున్న వర్తమానం ప్రకారం మందు గనిని రెండెడ్లబండి దాటుతూవుండగా ఈ దుర్ఘటన జరిగింది.

చెన్నుపాటి శేషగిరిరావు దంపతుల బెయిల్ పిటిషన్‌కు నిరాకరణ

సెషన్సు కోర్టులో

బందరు, ఆగస్టు 13— వల్లూరు పూర్ణచంద్రరావు హత్య కేసులో ప్రధాన కుట్రదారుగా పేర్కొనబడిన శ్రీ చెన్నుపాటి శేషగిరిరావు, ఆయన సతీమణి శ్రీమతి విద్యాధరపున ఈ నెల 11 వ తేదీన ఇక్కడ జిల్లా సెషన్సు కోర్టులో దాఖలుఅయిన బెయిల్ పిటిషన్‌ను సెషన్సు జడ్జి నిన్న విచారించి దానిని త్రోసిపుచ్చారు.

బందితుల తరపున శ్రీ పిన్నమనేని లింగయ్య వాదించి, ప్రాసిక్యూషన్ తరపున శ్రీ మండలి శ్రీనివాసరావు వాదించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ మండలి శ్రీనివాసరావు బందితులకు బెయిలు ఇవ్వరాదని వాదించారు.

కృష్ణాజిల్లా సెషన్సు జడ్జి శ్రీ యు. సేతు మాధవరావు శ్రీ చెన్నుపాటి శేషగిరిరావు దంపతుల తరపున దాఖలైన బెయిల్ పిటిషన్‌ను త్రోసిపుచ్చుతూ, ఈ హత్య కేసు అత్యంత క్లిష్టమైనదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

జాతీయం బ్యాంకులలో అయిదు మోసాలు

130-73 లక్షల మేరకు జరిగినట్టు వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 13— జాతీయంచేసిన బ్యాంకుల రంగంలో 1971 జనవరి నుంచి జూన్ నెల మధ్య 130-73 లక్షల రూపాయల మేరకు అయిదు మోసాలు జరిగినట్టు తెలుస్తున్నది,

ఈ క్రింది బ్యాంకులలో మోసాలు జరిగాయి.

నేటీ బ్యాంకి న్యూఢిల్లీ ప్రాంచి-60 లక్షల రూపాయలు, యూనియన్ బ్యాంకి-బొంబాయి 30530 లక్షలు. 7-12 లక్షలు, సెంట్రల్ బ్యాంకి-అకోలా-28-31 లక్షలు, దేనాబ్యాంకి మంగళూరు 15 లక్షలు.

ఈ బ్యాంకులలో ఏర్పాట్లను పరిశీలించడానికి రిజర్వు బ్యాంకి ఒక బృందాన్ని పంపిస్తున్నది. ఆయా బ్యాంకులకు చెందిన బృందాలు ఈ పరిశీలనలో ఆ బృందానికి తోడ్పడతాయి.

కేరళ ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

కొచ్చిన్, ఆగస్టు 13— కేరళ ప్రదేశ్ కొత్త కాంగ్రెసు కార్యవర్గం, శాసనసభ పక్షాల సంయుక్త సమావేశం కొట్టాయం పమ్మీపానగల కుమరకోమ్‌లో ఆగస్టు 22 వ తేదీన జరుగుతుంది.

అధ్యక్షమీనన్ మంత్రివర్గంలో కాంగ్రెసు పార్టి చేరే విషయాన్ని ఈ సమావేశంలో తుది నిర్ణయం చేయనున్నట్టు ప్రదేశ్ కమిటీ కార్యదర్శి శ్రీ ఎ. కె. ఆంథోనీ నేడు విలేకరులకు చెప్పారు.

"పిచ్చి కుక్కల్ని ఎవరు చంపాలి?"

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 13 — నిన్న శాసన మండలిలో పిచ్చికుక్కల వ్యవహారంపై కొంతసేపు రసవత్తరమైన చర్చ జరిగింది.

శ్రీ వై. వి. కృష్ణారావు లేచి, నిజామాబాద్ జిల్లా "ఇక్కి" గ్రామంలో పిచ్చికుక్కల బెడద తీవ్రంగా వున్నదని అన్నారు. ఆ గ్రామ సర్పంచ్ పిచ్చికుక్కలను చంపవలసిందిగా రాష్ట్ర ఆరోగ్య శాఖను కోరితే, ఆచార్యత మాదికాదు వాటికిసంబంధించిన శాఖకు వ్రాయవలసిందిగా సమాధానం ఇచ్చారని శ్రీ కృష్ణారావు తెలియజేశారు. వాటికి సంబంధించిన శాఖ ఏదో తెలపడం లేదన్నారు.

ఆవ్యవహారాన్ని చూసేది ఆ ఆరోగ్య శాఖ వారిదా? వెటర్నరీశాఖ వారిదా? అన్నబాధ్యతను ఒకరిపై ఒకరు నెట్టివేస్తారని శ్రీ జూపూడి యజ్ఞన్నారాయణ అన్నారు.

పిచ్చికుక్కలు ప్రజల్లో భీతిని కలిగిస్తాయి. ఇది శాంతి భద్రతల సమస్య కాబట్టి హోం మంత్రి చూడాలని శ్రీ కె. ఎల్. మహేంద్ర అన్నారు.

నష్టాల మధ్య వ్యవసాయ మంత్రి లేచి, వెటర్నరీశాఖవారిని చూడవలసిందిగా ఆదేశిస్తానని తెలియజేశారు.

పార్శ్వశామికులకు కొత్త సౌకర్యం

రాష్ట్ర సంస్థచే అద్దెకొనుగోలు పద్ధతిపై యంత్రాల సప్లయి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 13— పారిశ్రామిక వేత్తలకు అద్దెకొనుగోలుపద్ధతిపై యంత్రాలను సరఫరాచేసే పథకాన్ని దాదాపు జాతీయ లఘు పరిశ్రమల సంస్థనుంచి ఆంధ్రప్రదేశ్ లఘుపరిశ్రమాభివృద్ధి సంస్థకు త్వరలోనే బదిలీ చేయనున్నారు.

ఈ విషయాన్ని నేడు ఆంధ్రప్రదేశ్ లఘు పరిశ్రమాభివృద్ధి సంస్థ అధ్యక్షుడు శ్రీ సి. మాధవరెడ్డి పత్రికా విలేకరులకు తెలియజేశారు.

ఇట్టి ఏర్పాటు జరిగినప్పుడు పారిశ్రామిక వేత్తలకు మరింత వీలు ఏర్పడగలదని ఆయన వివరించారు.

నరసాపురం సమీపాన కొబ్బరిపీచు పరిశ్రమ

—150 వేల పెట్టుబడితో సంస్థాపన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) నరసాపురం, ఆగస్టు 13—

పశ్చిమ గోదావరి జిల్లా, నరసాపురం సమీపానగల సీతారామపురంలో లక్ష 50 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన "శ్రీ రత్నమ్ కాయిర్ గుడ్స్ ఇండస్ట్రీ"కి కలెక్టర్ శ్రీ ఎస్. ఆర్. గోవిందరాజన్ ఆగస్టు 11 న ప్రారంభోత్సవం గావించిన సందర్భంలో ప్రసంగిస్తూ, "కల్పవృక్షం"గా పేరెన్నికగన్న కొబ్బరిమొక్కం పెంపకంయెడల శ్రద్ధవహించి తద్వారా సంపద పెంపుదలకు కృషి చేయవలసినదిగా కోరారు.

జిల్లాలో ప్రస్తుతం 10 వేల ఎకరాలలో కొబ్బరితోటలు గలవనియు, ఇంకను జిల్లాయందు 550 మైళ్ల పొడవున గల రహదారుల ప్రక్కన, 220 మైళ్ల కాల్వగట్లపైన కొబ్బరిమొక్కలు నాటుటకు తాము ఒక పథకం రూపొందించామని గ్రామాలలో ఎంచాయతీలలోని ఖాళీ ప్రదేశాలలో కూడా కొబ్బరిచెట్లు నాటి అభివృద్ధి పరచుకోవలసినదిగా కలెక్టర్ సలహా యిచ్చారు. మొక్కలు తాము ఉచితంగా సరఫరాచేసి ఏర్పాటుచేయగలమని కలెక్టరు చెప్పారు.

జిల్లాలో నాటికి 84 మంది వ్యవసాయంపైన ఆధారపడిన జనాభా గలదని, వారిలో 60 శాతం వ్యవసాయ కూలీలు గలరని, ప్రకృతి వైపరీత్యాలవల్ల పంటలకు నష్టం వాటిలుతున్న ఈ తరుణంలో పరిశ్రమలు స్థాపించుట ఎంతైనా అవసరమని శ్రీ గోవిందరాజన్ చెప్పారు.

ఇక్కడ కోస్తా ప్రాంతంలో ఉప్పు పరిశ్రమ అభివృద్ధికి ఎంతైనా అవకాశం కలదని, కోస్తా తీరంలో ఈ పరిశ్రమ స్థాపనకు 550 ఎకరాలస్థలం కూడా ప్రభుత్వం ఎన్నికగావించిందని, పారిశ్రామికవేత్తలు ముందుకువచ్చినచో ప్రభుత్వం తప్పక సహకరింపగలదని, మత్స్య పరిశ్రమాభివృద్ధికి కూడా ఇక్కడ పనలు హెచ్చుగా గలవని. వాటిని సద్వినియోగపరచుకోవలసినదిగాను కలెక్టరు కోరారు. ధైర్యంతో ముందుకువచ్చి యింకస్ట్రీస్ స్థాపించిన శ్రీ కొండపీటి సుబ్బారావును కలెక్టరు అభినందించారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పరకాల శేషావతారం అధ్యక్షతవహించారు. శ్రీ శేషావతారం, స్థానిక సబ్-కలెక్టరు ఆఫ్ ఇండస్ట్రీస్ ఈ పరిశ్రమ జిల్లాయందు 550 మైళ్ల పొడవున గల రహదారులపై స్థాపించబడిన తీరుసగూర్చి వివరించారు.

ఈ పరిశ్రమవలన 12 మందికి ఉపాధి కలుగుతుందనియు, సాలీన ఒకలక్ష ఇరవై వేల రూపాయల కొబ్బరిపీచు పుట్టత్తి కాగలదనియు తెలుస్తున్నది. రాష్ట్ర ఫైనాన్షియల్ కార్పొరేషన్ ఈ పరిశ్రమ స్థాపనకు ఒక లక్ష రూపాయల ఋణం మంజూరుచేసినట్టు తెలుస్తున్నది.

తొలుత పరిశ్రమాధిపతి శ్రీ కొండపీటి సుబ్బారావు అతిథులకు స్వాగతం పలికారు.

అనంతరం జిల్లా కలెక్టరు శ్రీ గోవిందరాజన్ ప్రభుత్వ కాయిర్ గుడ్స్ ఫ్యాక్టరీ సందర్శించారు. అక్కడ సూపరింటెండెంటు శ్రీ ధర్మరాజుకు స్వాగతం చెప్పారు.

అత్యవసర సర్వీసుల నిర్వహణ బిల్లు

శాసన మండలి ఆమోదం : ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

హైదరాబాద్, ఆగస్టు 13—అత్యవసర సర్వీసుల నిర్వహణ బిలును శాసనమండలి నిన్న ఆమోదించింది.

ఇది దుష్టబుద్ధిగల, కార్మికుల ప్రాథమిక హక్కులను హరించేబిల్లు" వర్ణించి, తెలంగాణా ప్రజాసమితి సభ్యులు మినహా మిగిలిన ప్రతిపక్షాల సభ్యులు సభనుంచి అంతకుముందు వాకౌట్ చేశారు.

ఈ బిల్లు ప్రజాస్వామ్య విరుద్ధమైనదన్న ఆరోపణను ముఖ్యమంత్రి ఖండించి, అత్యయిక పరిస్థితి అత్యవసర సర్వీసుల నిర్వహణకు ఈ బిల్లు ఉద్దేశించబడిందని ఆయన చెప్పారు.

ఇండో-సోవియెట్ మైత్రి ఒప్పందం

పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 13— బంగ్లాదేశ్ పరిణామాలు సరిహద్దులలో ప్రత్యేక పరిస్థితిని సృష్టించాయని, ఆసవాళ్ళను దేశం ధైర్యంతోను, దీక్షితోను ఎదుర్కొంటుందన్న విశ్వాసం తనకు ఉందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు అధికార కాంగ్రెసు పార్లమెంటరీ సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు.

తమ పార్టీలో ప్రసంగంలో ఇటీవలి ఇండో - సోవియెట్ ఒప్పందం విషయం ప్రస్తావించి, ఆ ఒప్పందం ప్రజలలో ఎంతో ఆసక్తిని రేకెత్తించిందని శ్రీమతి గాంధి చెప్పారు. కాలం గడిచినకొలది ఆ ఒప్పందం దేశ ప్రయోజనాలకు ఎంత అనుగుణంగా వుందో తెలుస్తుందని ఆమె చెప్పారు.

బంగ్లాదేశ్ శరణార్థులకు ప్రభుత్వం సాధ్యమైనంత సహాయం చేస్తుందని శ్రీమతి గాంధి హామీ యిచ్చారు. వారి రాకవల్ల దేశంలోని పేదవర్గాలకు దెబ్బ తగలలేదన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవం రజతోత్సవాలు

వచ్చే 15 వ తేదీ నుంచి ప్రారంభమయ్యే స్వాతంత్ర్య దినోత్సవ రజతోత్సవాన్ని జరపడానికి, "ప్రయోజనకరమైన, వ్యయం తక్కువ అయ్యే" కార్యక్రమాన్ని రూపొందించవలసిందని ఆమె పార్టీ సభ్యులను కోరారు.

ఆ కార్యక్రమం సందర్భోచితంగా ఉండాలన్నారు.

పార్టీ జిల్లా శాఖలు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న వారిని కలుసుకొని, ఈ సందర్భంగా వారిని సన్మానించాలని కోరారు. తమను అంత్యం చేస్తున్నారన్న భావాన్ని వృద్ధులలో కలగకుండా చూడాలన్నారు. అటువంటి సభ్యులు ఈ వారంలో ఇక్కడ జరిగిన ప్రదర్శన సందర్భంలో తనను కలుసుకొని తమను అంత్యం చేస్తున్నట్టు విద్యాదు చేశారని ప్రధాని చెప్పారు.

సైనిక న్యాయస్థానంలో ముజిబుర్ రహమాన్ విచారణ

రాజ్యాంగ విరుద్ధమైనదని బ్రిటిష్ ఎం. పి. నిశిత విమర్శ

లండన్, ఆగస్టు 13— పాకిస్తాన్‌లో షేక్ ముజిబుర్ రహమాన్ విచారణ పాకిస్తాన్ సుప్రీం కోర్టు ఈవరకే దట్టవిరుద్ధమని ప్రకటించిన తర్వాతను కొనసాగించడమేనని బ్రిటిష్ పార్లమెంట్ సభ్యుడు, న్యాయవాది అయిన విలియమ్స్ విమర్శించారు.

"టైమ్స్" పత్రికకు ఆయన ఒక లేఖవ్రాస్తూ, ముజిబుర్ విచారణను ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన న్యాయస్థానంలో, ఢాకాలోని సుప్రీంకోర్టులో తాను ముజిబుర్ రహమాన్ న్యాయవాదిగా వ్యవహరించానని పేర్కొన్నారు.

ట్రిబ్యునల్‌లో విచారణ అంతా రాజ్యాంగవిరుద్ధమైనదని, సుప్రీంకోర్టు తీర్పునిచ్చినట్టు విలియమ్స్ చెప్పారు.

అయితే, ప

'రహమాన్‌పై చర్యవల్ల దుష్ఫలితాలు పాకిస్తాన్‌కే'

రాజ్యసభలో ప్రధాని శ్రీమతిగాంధి హెచ్చరిక

"బంగ్లా బంధు" ప్రాణాలను కాపాడడానికి సాధ్యమైనంత కృషి చేయగలమని వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 12— షేక్ ముజిబుర్ రహమాన్ విచారణవల్ల పశ్చిమ పాకిస్తాన్ ప్రభుత్వం ఆశించిన ఫలితాలకంటె దుష్ఫలితాలే ఎక్కువగా వుంటాయని, ఇది చరిత్ర పాఠమని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు.

బంగ్లాదేశ్‌లో ముఖ్యంగా రహమాన్ విచారణకు సంబంధించి ఎట్టి పరిణామాలు జరుగుతున్నయో ప్రపంచానికి తెలియజేయడంలో ఇండియా ప్రభుత్వం ఎమాత్రం అశ్రద్ధ చేయడం లేదని ఆమె అన్నారు.

షేక్ ముజిబుర్ రహమాన్ విచారణ నిన్న ప్రారంభమైనట్లు వచ్చిన వార్తలపై రాజ్యసభలో వచ్చిన సావధాన తీర్మానం సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలోని అన్ని పార్లమెంటులకు ఇండియా పార్లమెంటు తీర్మానం పంపాలన్న సూచనతో పాటు సభ్యులు చేసిన సూచనలకు ప్రభుత్వం అభ్యంతరం లేదని ఆమె అన్నారు. అయితే, భారత ప్రభుత్వం భావాలను పాకిస్తాన్ కొంతవరకైనా ఎరిశీలించగల స్థితిలోనే వీటికి అర్థం వుంటుందని ఆమె పేర్కొన్నారు.

"ఇస్లామాబాద్ సందర్శించవలసిందిగా ఉథాంట్‌ను కోరడానికి అభ్యంతరం లేదు. నేను లేఖ వ్రాసినంత మాత్రాన ఆయన ఇస్లామాబాద్ సందర్శిస్తారా? నేను చెప్పలేను. పైగా, మనం చేసే ఇటువంటి చర్యలు పాకిస్తాన్ సైనిక పాలకులను మరింత రెచ్చగొడతాయి. అందువల్ల ఈ చర్యలకు మనం ఆధ్యర్యం వహించాలా అన్న అంశాన్ని ఎరిశీలించాలి" అని శ్రీమతి గాంధి పేర్కొన్నారు.

ముజిబుర్ రహమాన్‌కు మరణ శిక్ష పడితే, అది యాహ్యా ప్రభుత్వానికి బెడిసికొడుతుందని ఆమె అన్నారు. రహమాన్ ప్రాణాలకు ప్రమాదం జరిగితే బంగ్లాదేశ్ స్వాతంత్ర్య పోరాటం యాహ్యా ప్రభుత్వం వినాశనానికి నాందికాగలదని ప్రధాని వివరించారు.

"ముజిబుర్ రహమాన్ ఒక వ్యక్తి మాత్రమే కాదు. బంగ్లాదేశ్ ప్రజల ఆశలకు, ఆశయాలకు ఆయన చిహ్నం" అని ఆమె అన్నారు.

షేక్ రహమాన్ ప్రాణ రక్షణకు ఇండియా సాధ్యమైనంత కృషి చేస్తుందని ఆమె సభ్యులకు హామీ ఇచ్చారు.

రహమాన్‌పై సైనిక న్యాయస్థానం నైకొనే చర్య బంగ్లాదేశ్‌లోనే కాక, మొత్తం ప్రపంచంలోనే తీవ్ర పరిణామాలకు దారితీయగలదని ఆమె లోకసభలో మాట్లాడుతూ చెప్పారు.

సురేంద్రపాల్ సింగ్ హెచ్చరిక

అంతకు ముందు విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ సురేంద్రపాల్ సింగ్ రాజ్యసభలో సావధాన తీర్మానానికి సమాధానంగా ఒక ప్రకటనచేస్తూ రహమాన్‌కు ప్రాణహాని జరిగితే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు.

రహమాన్‌కు విధించే శిక్షలో మరణశిక్షకూడా వుండవచ్చునని యాహ్యాఖాన్ చేసిన ప్రకటనను గుర్తుచేస్తూ, ఈ పరిణామాల పట్ల ప్రభుత్వం ఆందోళన చెందుతున్నదని శ్రీ సింగ్ చెప్పారు.

షేక్ ముజిబుర్ రహమాన్‌పై విచారణ పేరుతో తతంగం జరపడం మానవ హక్కులను ఉల్లంఘించడమేనని ఈ చర్యను మొత్తం ప్రపంచం ఖండించాలని ఆయన అన్నారు.

ఈ విషయంలో ఇండియా ఆందోళనను ఐక్యరాజ్యసమితి కార్యదర్శికి తెలియజేయడం జరిగిందని ఆయన చెప్పారు.

రహమాన్‌కు ప్రాణహాని జరిగితే బంగ్లాదేశ్‌లో ఏర్పడే పరిణామాలకు పాకిస్తాన్ ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వుంటుందని ఆయన అన్నారు.

లోకసభ సభ్యుల అభ్యర్థన

షేక్ ముజిబుర్ రహమాన్‌ను విడుదల చేయాలని కోరుతూ లోకసభ తీర్మానం చేయాలని లోకసభలో ఎలుపు సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు.

"బంగా బంధు" భద్రత గురించి సభలో పలువురు సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు.

షేక్ రహమాన్‌ను కలవనీకపోవడానికి ప్రతినిధిని పంపవలసిందిగా ఐక్యరాజ్య సమితిని కోరాలని అధికార కాంగ్రెస్ సభ్యుడు శ్రీ చిత్తాబాబు వాజిగ్రాహి కోరారు.

"రహమాన్ విచారణ నిలిపివేయండి"

ప్రెసిడెంట్ యాహ్యాఖాన్‌కు షేక్ అబ్దుల్లా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 12— షేక్ ముజిబుర్ రహమాన్‌పై విచారణ ఉపసంహరించుకొని అందరికీ ఆమోదయోగ్యమైన సముచితమైన రాజకీయ పరిష్కారం సాధించడానికి ప్రయోజనదాయకమైన సంప్రతింపులు ప్రారంభించాలని షేక్ మహమ్మద్ అబ్దుల్లా ప్రెసిడెంటు యాహ్యాఖాన్‌కు విజ్ఞప్తి చేశారు.

విచారణ గురించి మరొకసారి ఆలోచించవలసిందిగా కోరుతూ షేక్ అబ్దుల్లా యాహ్యాఖాన్‌కు నేడు ఒక టెలిగ్రాం పంపారు.

రహమాన్ విచారణ తూర్పు పాకిస్తాన్ సమస్యకు పరిష్కారం కాబోదని తాను అనుకుంటున్నానని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్ సమస్యపై ఇంతకాలం మౌనంగా వున్న అబ్దుల్లా నేటి టెలిగ్రాంలో తూర్పు బెంగాల్ సమస్య శాంతి భద్రతలకు సంబంధించిందే కాదని మానవత్వానికి సంబంధించిందని అన్నారు.

ఢిల్లీలో 11 వేలమంది జనసంఘ్ ప్రదర్శకుల అరెస్ట్

న్యూఢిల్లీ, ఆగస్టు 12— బంగ్లాదేశ్‌ను గుర్తించాలని కోరుతూ జనసంఘ్ జరుపుతున్న ఆందోళనలో నేడు 12వ రోజు ప్రదర్శనలో పార్లమెంటు వద్ద రాష్ట్రపతి వద్ద 11 వేలమంది జనసంఘ్ కార్యకర్తల అరెస్టయారు.

పార్లమెంటు వద్ద పదివేల మంది అరెస్టు కాగా, రాష్ట్రపతి వద్ద 12 వందల మంది స్త్రీలు పిల్లలు అరెస్టు అయారు.

ఇండియా గేటు వద్ద జరిగిన సమావేశంలో పార్టీ అధ్యక్షులు శ్రీ దాశ్‌పాండే ప్రసంగించిన తరువాత కాషాయవర్ణ ఏజాకాలు ధరించిన జనసంఘ్ కార్యకర్తలు రాష్ట్రపతి భవన్ విషేధాజ్ఞలను ధిక్కరించి అరెస్టయారు.

అరెస్టయిన వారిని జైలు శిబిరాలకి చేర్చడానికి పోలీసులు 150 బస్సులను వినియోగించారు.

12 రోజుల ప్రదర్శనలలో మొత్తం 23 వేల మంది అరెస్టయారు.

లయల్‌పూర్ జైలులో రహమాన్ విచారణ?

లయల్‌పూర్, ఆగస్టు 12— అవామీలీగ్ నాయకుడు షేక్ ముజిబుర్ రహమాన్ విచారణ గురించి రహస్యంగా వుంచాలని పాకిస్తాన్ సైనిక ప్రభుత్వం దృఢంగా వున్నప్పటికి మధ్య పంజాబ్‌లోని ఈ పట్టణానికి అయిదు కిలోమీటర్లలో తీవ్రమైన బందోబస్తుతో వున్న ఎరగోలం జైలులో "బంగా బంధు" స్వాతంత్ర్యం కోసం న్యాయ సంబంధమైన యుద్ధం జరుపుతున్నట్టు తెలుస్తున్నది.

నగం నిర్మాణం పూర్తి అయివున్న ఈ జైలులో పనిచేస్తున్న కార్మికులు రహమాన్ ఎయిర్ కండిషన్డు గదిలో కర్ఫ్యంలో వున్నారని, ఆయనకు రైస్ ఆహారంగా ఇస్తున్నారని, ఒక డాక్టరు ఆయన ఆరోగ్య పరిస్థితిని చూస్తున్నారని చెప్పారు.

ఈ సమాచారం తెలిసిన ఎత్తికి విలేకరులు జైలు చుట్టుకు వెళ్ళగా, ఒక సైనికాధికారి అటుకు వచ్చి లోపల ఎవరూ లేరని, విచారణ జరగడం లేదని చెప్పారు.

అయితే, లయల్‌పూర్ పట్టణంలోని ఒక సర్క్యూట్ హౌస్‌లో ఒక సైనికాధికారి వున్నారు. సర్క్యూట్ హౌస్‌లో సైనిక న్యాయమూర్తి వుంటున్నారని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

బంగాదేశ్ గుర్తింపు

రాజ్యసభలో మంత్రి శ్రీ ఖాడిల్కార్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 12— బంగ్లాదేశ్ శరణార్థులకు రెండు వందల కోట్లు కేటాయింపును నేడు రాజ్యసభ ఆమోదించింది.

ఈ బిల్లును ఇంతకు పూర్వం లోకసభ ఆమోదించింది. బిల్లును కేంద్ర పునరావాస శాఖ మంత్రి శ్రీ ఆర్. కె. ఖాడిల్కార్ ప్రతిపాదించారు.

బంగ్లాదేశ్‌ను భారతీయ ప్రజలు ఎప్పుడో గుర్తించారని, ప్రభుత్వం కూడా త్వరలో గుర్తించగలదని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌కు కొమిల్లా విద్యార్థుల అలిమేటమ్

అగర్తాల, ఆగస్టు 12— ముజిబుర్ రహమాన్ ప్రాణాలకు ఎటువంటి ప్రమాదమైనా జరిగితే ప్రజాస్వామ్య వ్యవస్థకు, జాతి సమైక్యతకు సహజీవనానికి ప్రమాదం తెచ్చిపెట్టుకోగలదని పాక్ సైనికులనుంచి విముక్తంగా వుండబడిన కొమిల్లా పట్టణంలోని బంగ్లాదేశ్ కేంద్ర విద్యార్థుల కార్యావరణ సంఘం నాయకులు పాకిస్తాన్ ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.

'కొత్త పరిణామాలను ఎదుర్కొనడానికి సమైక్యంగా వుండాలి'

ప్రధాని శ్రీమతి గాంధి సూచన

హైదరాబాద్, ఆగస్టు 12— బంగ్లాదేశ్ ప్రజలపట్ల పాకిస్తాన్ సైనిక ప్రభుత్వం అవలంబించిన మారణహోమం, ఇంతవరకు స్వతంత్ర జాతిగా మనం ఎదుర్కొంటున్న సవాళ్ళలో పెద్దదని ప్రధాని శ్రీమతి ఇందిర అన్నారు.

తెలంగాణా అల్ప సంఖ్యాకవర్గాల సదస్సుకు ఒక సందేశం పంపుతూ సమైక్యతతో, మత సామరస్యంతో వుంటే ఈ సవాలును మనం ఎదుర్కొనగలమని అన్నారు.

ఐక్యత, క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసం ఈనాడు ముఖ్యంగా అవసరమని ఆమె అన్నారు. అప్పుడే మనం బంగ్లాదేశ్ ప్రజలకు తోడ్పడగలమని, మన విలువలను, స్వాతంత్ర్యాన్ని కాపాడుకొనగలమని ఆమె అన్నారు.

తెలంగాణా అల్ప సంఖ్యాక వర్గాలవారు ఆగస్టు 21 వ తేదీన బంగ్లాదేశ్‌కు సంఘీభావంగా ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

సోవియెట్ యూనియన్‌చే ఉపగ్రహ ప్రయోగం

వాతావరణ పరిశీలన నిమిత్తం

మాస్కో, ఆగస్టు 12— సోవియెట్ యూనియన్ నేడు కాస్మాస్-419అనే కొత్త ఉప గ్రహాన్ని టూకక్యలోనికి ప్రయోగించింది.

భూమికి చాల ఎత్తున వాతావరణ పరిశోధనకు భౌతీయ పరికరాలను ఈ ఉపగ్రహంలో అమర్చారని టాస్ వార్తా సంస్థ వెల్లడించింది.

ఉపగ్రహం 89 నిమిషాలకు ఒకసారి భూమిని చుట్టి వస్తుంది.

అతి వృష్టి, అనావృష్టి పరిస్థితి

లోకసభలో చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 12— అతివృష్టి, అనావృష్టిద్వారా ఎర్పడిన పరిస్థితిని నేడు లోకసభ చర్చించింది.

వరదల నీభత్సంవల్ల ప్రభుత్వం మొసలి కన్నీరు కార్చుతున్నదని కొత్త కాంగ్రెసు సభ్యుడు శ్రీ పరిపూర్ణానంద విమర్శించారు.

దుర్భిక్షం నివారణకు కేంద్రం సహాయం

ఆచార్యరంగా విజ్ఞప్తి

గుంటూరు, ఆగస్టు 12— ఆంధ్రప్రదేశ్‌లో దుర్భిక్ష పరిస్థితుల నివారణకుతోడ్పడే నిమిత్తం కేంద్ర ప్రభుత్వం సహాయం చేయాలని స్వతంత్ర పార్టీ నాయకుడు ఆచార్య ఎన్. జి. రంగా విజ్ఞప్తి చేశారు.

17. One Instructor/Assistant Professor, Soil Survey Division, Indian Photo-Interpretation Institute, Survey of India, Dehra Dun, Ministry of Education & Social Welfare. Pay Rs. 400—40—450—30—600—35—670—EB—35—950. Age limit 35 years. Qualifications essential (i) Master's degree in Agronomy/Soil Science/Agricultural Chemistry of a recognised university or equivalent. (ii) About three years' research and/or teaching experience with special reference to soil survey. (iii) Knowledge of the techniques of photo-interpretation of soil surveys.

18. Thirty (Thirteen Existing & Seventeen Anticipated) Meteorologists, Grade II, India Meteorological Department, Ministry of Tourism & Civil Aviation. Pay Rs. 400—40—800—50—950. Age limit 35 years. Qualifications essential (i) *For twenty posts (eight existing and twelve anticipated)*: Second class M.Sc. degree in any of the following subjects or equivalent: Meteorology, Physics, Statistics, Mathematics, Applied Physics and Geophysics. (Candidates with Geophysics should have specialised in one of the following subjects: Meteorology, Oceanography, Hydrology, Geomagnetism, Seismology). *For five posts (three existing and two anticipated)*: Second class M.Sc. degree in Physics with specialisation in Radio Physics or Electronics or Telecommunications. *For five posts (two existing and three anticipated)*: Second class degree in Engineering (Tele-communications). (ii) About two years' research experience, as evidenced by published papers, in any of the subjects or fields mentioned above.

19. One Lady Assistant Lecturer in Medical Laboratory Technology, Women's Polytechnic, Delhi Administration, Delhi. Pay Rs. 375—25—500—30—590—EB—30—650. Age limit 40 years. Qualifications essential (i) Second class Master's degree in Biochemistry or Bacteriology of a recognised university or equivalent. (ii) About one year's professional/teaching experience.

20. One Master for Motor Launch 'BITRA', Ministry of Shipping & Transport (Transport Wing). Pay Rs. 725—25—825. Age limit 45 years. Qualifications essential: Certificate of Home Trade Master or Mate of foreign going ships or equivalent in the Indian Navy.

CORRIGENDUM

One Stores Officer, Research & Development Organisation, Ministry of Defence. Reference item 19 of Commission's Advertisement No. 29, published on 17-7-1971. It is notified for general information that the number of post has since increased from one to two. Other conditions remain unchanged. Closing date for receipt of applications extended to 13-9-1971 (27-9-1971 for applicants from abroad and for those in the Andaman & Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). Those

నాలు లక్షలతో వరంగల్లు జిల్లాలో కరవుపనులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) వరంగల్లు, ఆగస్టు 13—

వరంగల్లు జిల్లాలో నాలు లక్షల రూపాయిల మేరకు పెక్కు కరవు సహాయక పథకాలను ప్రారంభించినట్టు జిల్లా కలెక్టర్ తెలియ జేశారు.

తక్కావి ఋణాలు సన్నకారు రైతులకు ఇచ్చే నిమిత్తం మూడు లక్షల రూపాయలు కేటాయించినట్టు వివరించారు.

మంచినీటి బావులను లోతు చేయడానికి ప్రత్యేకంగా లక్షరూపాయలు ఇచ్చినట్టు ప్రకటించాడు.

దుర్భిక్ష పరిస్థితులలో ఆదుకొనడానికి వరంగల్లు పట్టణంలో సహా అన్ని ముఖ్య కేంద్రాలలో త్వరలో చౌక ధరల దుకాణాలు ప్రారంభించగలమని కూడా జిల్లా కలెక్టర్ చెప్పారు.

రైతులనుంచి బకాయిలు వసూలు చేయడంలో మోరటు విధానాలను అనుసరించవలదని వుత్తరువులు జారీచేసినట్లు ఆయన ప్రకటించాడు.

మెట్టపంటలన్నీ వానలులేక దెబ్బతిన్నాయి. నీరులేక వాడుమన్లు మాడిపోయినాయి. వ్యవసాయకూలీలకు పనులు పోయినాయి.

వరంగల్లు జిల్లాలో కరవు పరిస్థితులు తీవ్రంగా వున్నాయి.

సాలూరులో సహాయ కార్యక్రమాలకు విజ్ఞప్తి

సాలూరు, ఆగస్టు 13 — సాలూరులో కరవు సహాయ కార్యక్రమాలను అమలు జరపాలని, చవుకధరల డిపోలను ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరడానికి సాలూరు కాంగ్రెసు కమిటీ ఇటీవల సమావేశమై తీర్మానం చేసింది.

నగరం సమితిలో దుర్భిక్షం

నగరం, ఆగస్టు 13 — నల్లగొండ జిల్లా నగరం సమితిలో తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడి మంచినీటికి కూడా కరవు ఏర్పడింది. పంటలు దెబ్బతిన్నాయి. వ్యవసాయ కూలీలకు జీవనోపాధి పోయింది.

నగరం సమితిని "కరవు ప్రాంతం"గా పరిగణించాలని ప్రభుత్వాన్ని కోరుతూ సమితి ఏకవ స్థాయీ సంఘం తీర్మానం చేసింది.

మెహబూబాబాద్ ప్రాంతం పరిస్థితి

హైదరాబాద్, ఆగస్టు 13 — వరంగల్లు జిల్లా మెహబూబాబాద్ ప్రాంతాన్ని కరవు ప్రాంతంగా ప్రకటించాలని పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ షంటూ సత్తిరెడ్డి నేడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మెట్ట పంటలు పూర్తిగా ఎండిపోయాయని, బావులలో నీరు ఇంకిపోయిందని, పశుగ్రాసం కూడా లేదని తెలియజేశారు.

హరిజనులు, లంబాడీలు తదితర బలహీనవర్గాలు పనులులేక వస్తులు పడుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వం వెంటనే కరవు సహాయక పనులు ప్రారంభించాలనికూడా ఆయన విజ్ఞప్తి చేశారు.

ఖమ్మం జిల్లా కలెక్టర్ వివరణ

ఖమ్మం, ఆగస్టు 13 — వరంగల్లు జిల్లాలో కరవు సహాయక కార్యక్రమాలను అమలు పర్చడానికి ప్రభుత్వం ఎనిమిది లక్షల రూపాయలు విడుదల చేసినట్టు జిల్లా కలెక్టరీ ప్రకటించాడు.

మిగిలిపోయిన పథకాలను పూర్తిచేయడానికి, తద్వారా పనులు కల్పించడానికి, మంచినీటి బావులు లోతు చేయించడానికి, ఋణాలు ఇవ్వడానికి ఈ సొమ్మును వినియోగించడం జరుగుతుందని ఆయన చెప్పాడు.

జిలాలో ప్రారంభించదలచిన సహాయ కార్యక్రమాలపై ప్రభుత్వానికి సమగ్రమైన వివేదిక పంపాడు.

కోటి రూపాయల వ్యయంతో కూలీలకు ఉపాధి ప్రదానమైన పథకాలు, భూసార పరిరక్షణ పథకాలు బావుల త్రవ్వకం వంటి కార్యక్రమాలతో జిల్లా కలెక్టరీ ప్రభుత్వానికి వివేదిక సమర్పించాడు.

త్వరలో 150 చౌక ధరల దుకాణాలను ప్రారంభించనున్నట్టు ఆయన చెప్పాడు.

సహకార సంఘాలద్వారా బియ్యం అమ్ముతున్నాడు.

రెవిన్యూ బోర్డు ఒకటవ సభ్యుడు మూడవ సభ్యుడు త్వరలో ఈ జిల్లాలో పర్యటిస్తారని తెలుస్తున్నది.

శ్రీకాకుళం జిల్లాలో కరువు

శ్రీకాకుళం, ఆగస్టు 13 — పైలీన తుఫానువల్ల విపరీతం కావడంతో ఈ సంవత్సరం శ్రీకాకుళం జిల్లాలో ఎంటలు దెబ్బతినడమే కాకుండా త్రాగే నీటికి, పశువుల మేతకు కొరతతో తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడినాయని జిల్లా స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. స్వామి నాయుడు ఒక ప్రకటనలో తెలియజేశారు.

దుర్భిక్షం ముఖ్యంగా కొస్తా ప్రాంతాలలో అధికంగా వున్నదని ఆయన పేర్కొన్నారు.

వ్యవసాయ కూలీలకు రాగులు ప్రధానమైన ఆహారధాన్యమని, అటువంటి పంట దెబ్బతినడంతో వారి పరిస్థితి కటకటగా వున్నదని కూడా ఆయన వివరించారు.

తగినన్ని చౌక ధరల దుకాణాలు తెరవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

టూమి శిస్తు వసూళ్ళను ఆపివేయాలని కూడా విజ్ఞప్తి చేశారు.

నిజామాబాద్ పంచాయతీ సమితి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నిజామాబాద్, ఆగస్టు 13 — చౌక ధరల దుకాణాలను తెరవాలని గత శనివారంనాడు సమావేశమైన నిజామాబాద్ పంచాయతీ సమితి తీర్మానించింది. మంచినీటి బావులను లోతు చేయడానికి, రోడ్లు, వంతెనలు, మైనర్ ఇరిగేషన్ పనులు ప్రారంభించడం ద్వారా వ్యవసాయ కూలీలకు ఉపాధికల్పించడానికి 25 లక్షల రూపాయలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరాడు.

మంచినీటి బావులను లోతు చేయడానికి గ్రామ పంచాయతీ నిధులపైవున్న నిర్బంధాలను తొలగించాలని కూడా వారు ప్రభుత్వాన్ని కోరారు.

సబ్రిజిస్ట్రేటుకు రిగ్గులను, కంపెడ్లను సప్లయి చేయాలని కూడా ఆ తీర్మానంలో కోరారు. నిజామాబాద్ జిల్లాను దుర్భిక్ష ప్రాంతంగా ప్రకటించి, శిస్తువసూళ్ళను ఆపివేయాలని కూడా కోరారు.

పెదపల్లి తాలూకా

పెదపల్లి, ఆగస్టు 13 — పెదపల్లి యూత్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. శేషయ్య ఇలా తెలుపుతున్నారు:

"ఈ సంవత్సరం ఇంతవరకు కరీంనగర్ జిల్లాలోని పెదపల్లి తాలూకాలో ఏ కొన్ని గ్రామాలలోను తప్ప వూరి తాలూకాలో వర్షాలు లేవు. వేసిన పునాస పైరులు ఎండిపోవుతున్నవి. ఇంతవరకు వరినాట్లుపడలేదు. చెరువులలోనే కాదు, బావులలో కూడా తాగే నీరు కరువైనది. ఆహార ధాన్యముల ధరలు దినదినము పెరిగిపోవుతున్నవి. బియ్యం ధర క్వింటాలు రూ 150 ల వరకు పెరిగిపోయినది. మిగతా వస్తువుల ధరలు అన్ని ఆకాశాన్ని అంటిపోవుతున్నవి. కాని ఇంతవరకు బాధ్యతగల ఉద్యోగులెవరు ప్రజల బాధల గురించి శ్రద్ధతీసుకున్నవారు లేరు. ప్రజానాయకులెవరికి ప్రజల దృష్టిలో వున్నటు తోచుటలేదు. ఈ విధమైన దారుణ కరువు పరిస్థితులలో ప్రభుత్వాధికారులు ప్రజలపై అధ్యాపి. సహకార సంఘాలు, కాయిలు, శిస్తు కాయిలు నానారకాల వసూళ్ళకై వత్తిడి చేయుచున్నారు. వేసిన పైరుల రక్షణకై రోజు ఆకాశంవంక చూస్తూ అక్రందించే రైతు ఈ వసూళ్ళ బాధతో మూలిగే నిక్కపై తాటిపండు అన్న రీతిగా. అలవుటించే రైతులకు తగు సహాయ సహకారాలు అందించుటకు బదిలు ప్రజలకు సరియైన ధరకు ఆహార ధాన్యాలు అందించుటకు ప్రభుత్వం వెంటనే తగు చర్య తీసుకోవలయునని మనవి చేయుచున్నాను."

సూర్యాపేట సమితి

సూర్యాపేట, ఆగస్టు 13 — దుర్భిక్ష పరిస్థితులవల్ల సమితి ఎంటలు దెబ్బతిని పోవడంతో వ్యవసాయ కూలీలు పనులులేక వలసపోతున్నారని సూర్యాపేట సమితి అధ్యక్షుడు శ్రీ మిక్కిలినేని నీలాకామారావు ఒక ప్రకటనలో పేర్కొన్నాడు.

వేరుసెనగ ఎంట, వాణిజ్యపంటలు దెబ్బతినడంతో వ్యవసాయ కూలీల పరిస్థితి దుర్భరంగా తయారైనదని ఆయన పేర్కొన్నారు.

మొత్తం 36 571 ఎకరాల వరిసంటకు 3800 ఎకరాలలో బావుల్ క్రింద నాట్లుపేయడం జరిగిందని, ఇప్పుడు పడిన నాటకు అయిన బావులనీరు అందడంలేదని పేర్కొన్నాడు.

మళ్ళలో నాడు మదిరిపోయిందని, ఇటువంటి పరిస్థితులలో రైతులు చాలా నష్టపోయారని అన్నారు.

సమితిలోని అన్నిప్రాంతాలలో మంచినీటి బావులు ఎండిపోయాయని ఆయన చెప్పారు.

కాకినాడలో తూర్పు గోదావరి స్టేట్ బ్యాంకి ఉద్యోగుల సమావేశం

కాకినాడ, ఆగస్టు 13 — తూర్పు గోదావరి జిల్లా స్టేట్ బ్యాంకి ఉద్యోగుల మండల సమావేశం మొట్టమొదటిసారిగా ఇటీవల ఇక్కడ జరిగింది.

సమావేశానికి సంఘం అధ్యక్షుడు శ్రీ పి. వి. శాస్త్రి అధ్యక్షత వహించాడు.

ఉద్యోగుల సంఘాలలో రాజకీయ పార్టీలకు ప్రవేశం కల్పించరాదని, బయట వ్యక్తులను జోక్యం చేసుకోనియరాదని అన్నారు.

నంద్యాల బస్సుస్టాండ్‌లో లయన్స్‌క్లబ్ నిర్మించే వాటర్‌టాంకుకు జిల్లా (లయన్స్) గవర్నర్ శ్రీ ఎ. రంగారావు శంకుస్థాపన చేస్తున్నప్పటి చిత్రం

పల్లపట్ల సమితిలో 10,000 ఎకరాలలో పూర్తిగా పైర్లు నష్టం

—ఆరు వేల ఎకరాలలో నాట్లుపడని స్థితి

పల్లపట్ల, ఆగస్టు 13—

పల్లె తాలూకాలోని పల్లపట్ల సమితిలో 64 వేల ఎకరాలు వరి పండించే ప్రాంతం వుంది. ఈ సంవత్సరం సకాలంలో వర్షాలులేక ఆగస్టులో కూడా వరినాట్లు పూర్తికాలేదు. ఈ సమితి ప్రాంతంలో సుమారు నాలుగు వేల ఎకరాల భూమిలో నాట్లు వేయలేదు

సమితి అధ్యక్షులు శ్రీ టి రామకృష్ణ మూర్తి ఇంకా ఇలా ప్రకటిస్తున్నారు:

రేపల్లె సబ్‌డివిజన్‌లోని పల్లపట్ల, అడవులుకీవి, ప్రజం, కళ్ళేపాలెం, ఏటిపాలెం ఈదులపల్లి, గరువుపాలెం, కూచినపూడి మొదలగు గ్రామాలలో 4000 ఎకరాలు, సెంట్రల్ సబ్‌డివిజన్‌లోని అమృదాలపల్లి, కడాంపట్టం, పెదపల్లి, రాంభొట్లపాలెం, పొన్నపల్లి, గూడపల్లి, నడింపల్లి మొదలగు గ్రామాలలోని 1100 ఎకరాలలో నేటివరకు నాట్లు వేయలేదు. పొన్నపల్లి, ఏటిపాలెం, ఈదులపల్లి, ప్రజం, అడవులుకీవి గ్రామాలలోని కొన్ని ప్రాంతాలకు నీటి సరఫరా కాక, వర్షాలు కురియక నాడుదొడ్లు ఎండిపోతున్నవి. వేసిన నాట్లు కూడా యీ సమితిలో హెచ్చు శాతం చౌడు భూమి ప్రాంతం కాబట్టి దుబ్బిపోతున్నవి.

పి. డబ్ల్యు. డి. అధికారులు, ఎంతజాగ్రత్తలు తీసికొని హెచ్చు నీరు మంజూరు వేసినప్పటికి పరిస్థితులలో మార్పు రాలేదు.

ఇది చాలక చివరకు ఎండిపోవుట, "హిస్సా" తెగులు మొదలగు అనర్గముల వల్ల సుమారు 10,000 ఎకరముల పంట నష్టమైపోయినది. ముదురు నారుమళ్ళు పనికి రాకుండా పోయినవి. వర్షాభావంవల్ల 600 ఎకరములలోని వేరుశనగ పైరు పూర్తిగా ఎండిపోయినది. పశుగ్రాసమునకు కూడా తీవ్ర క్షామస్థితి సంభవించినది.

ఆగస్టులో నాట్లు వేయుటవల్ల సహజంగా తక్కువ దిగుబడి, తెగుళ్ళు కూడా హెచ్చుగానే సంభవిస్తాయి. గత మూడు సంవత్సరాలనుంచి పంటలు పండక అనేక ఇబ్బందులకు రైతులు గురౌతున్నారు. అప్పులలో మునిగివున్న రైతులు ఈ పంటలు కూడా చేతికందవని భీతితో తల్లడిల్లిపోతున్నారు. బాలీదానాలు కూలితో కటకటలాడు పేదప్రజలు బస్తా రు 60ల చొప్పున ధాన్యం కొని తినలేక ఉపవాసములతో మాడుతున్నారు.

వల్లె ప్రాంతములలో బియ్యం దొరకక వివరీతమైన బాధలకు గురియవుతున్నారు.

కనుక ప్రభుత్వంవారు కనికరముచూపి వెంటనే చౌకడిపోలను ప్రతి పంచాయతీలో ప్రారంభించాలి.

అధికంగా నీరు సరఫరాచేసి మిగిలిన ప్రాంతంకూడా సాగయగునట్లు ఏర్పాట్లు చేయవలెను.

తెగుళ్ళు తగిలిన ప్రాంతములకు సబ్సిడీ వస్తువులపై క్రిమి సంహారక మందులను సరఫరా చేయవలెను. కరవు పనులను వెంటనే చేబట్టి కూలిలేక బాధపడుతున్న పేద ప్రజలకు ఉపాధి కల్పించవలనని ప్రభుత్వము వారు వెంటనే తగు చర్యలు తీసికొనవలనని కోరుతున్నాను.

శ్రీకాకుళం జిల్లాలో కాటక పరిస్థితి

శ్రీకాకుళం, ఆగస్టు 13 — ఈ జిల్లాలో సకాలంలో వర్షాలు కురవకపోవడంవల్ల కరవు పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఎక్కడచూచినా పొలాలు దీటలువారిఉన్నాయి. చీపురుపల్లి, రాజాం ప్రాంతాలలో పొలాలన్నీ ఎండిపోయి ఉన్నాయి.

పత్రికా విలేకరులు వర్యటించిన ఈ ప్రాంతాలలో సకాలం వర్షాలు లేకపోవడంవల్ల పొలాలు శూన్యంగా ఎండి ఉన్నాయని ప్రజలు ప్రజా ప్రతినిధులు చెప్పారు. తక్షణం ప్రభుత్వం ఆదుకోకపోతే వుందని చెప్పారు.

'సోమశిల ప్రాజెక్టుకు పతిబంధకమైన శ్రీ బ్రహ్మానందరెడ్డి'

శ్రీ చంద్రశేఖరరెడ్డి ఆరోపణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, ఆగస్టు 13 — సోమశిల ప్రాజెక్టు విషయంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అడుగడుగున ప్రతిబంధక మవుతున్నారని ఇటీవల ఇక్కడ జరిగిన ఒక సభలో శ్రీ చంద్రశేఖరరెడ్డి ఆరోపించారు.

సోమశిల ప్రాజెక్టువల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న వైఖరివల్ల నెల్లూరు జిల్లా నన్ దెల్టా ప్రాంతాల రైతులలో నెర్పడిన అసంతృప్తి క్రమక్రమంగా ఆందోళన రూపం ధరిస్తున్నది.

సోమశిలఘాట్ వద్ద పెన్నానదిమీద 32 కోట్ల వ్యయంతో నిర్మింపదలచిన డాం ఎత్తును మార్చు చేయడంవల్ల రైతులకు అసంతృప్తి అధికమైంది.

ఈ ప్రాజెక్టుకోసం కడచిన 50 సంవత్సరాలనుంచి రైతులు ఆందోళనజరుపుతున్నారు

రైతులనుంచి అభివృద్ధి నుంకం వసూలు చేయడానికి వీలుగా ఆయకట్టును నిర్ణయిస్తూ ప్రభుత్వం ఇటీవల చేసిన ప్రకటన రైతులకు విచారం కలిగించింది.

సోమశిల పథకాన్ని తగ్గించినందుకు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో నిరసన ప్రదర్శనలు, సమావేశాలు సభలు ఇటీవల తరచుగా జరుగుతున్నాయి.

ఆత్మకూరులో ఇటీవలజరిగిన సమావేశం, ప్రదర్శనలు, నెల్లూరులో మొన్న జరిగిన బహిరంగసభ, కావలిలో జరిగిన రైతు ప్రదర్శనలు ప్రభుత్వ వైఖరివల్ల ప్రజలలో ఏర్పడిన అసంతృప్తి తెలుస్తున్నది.

ప్రభుత్వం అనుసరించే "పేచిచూచు" విధానం లక్ష్యపెట్టక లక్ష్యం సాధించేవరకు పట్టువదలరాదన్న ఆవేశం రైతులలో కన్పిస్తున్నది.

ఇటీవల నెల్లూరులో జరిగిన సభలో శ్రీ చంద్రశేఖరరెడ్డి ప్రసంగిస్తూ స్వర్గీయ ఎ. సి. సుబ్బారెడ్డితో విభేదాలవల్ల ఇప్పటి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సోమశిల ప్రాజెక్టు విషయాన్ని పైకి రానీయకపోవడమే కాకుండ స్వర్గీయ సుబ్బారెడ్డి ప్రయత్నాలకు ప్రతిబంధకమైనారని ఆరోపించారు.

మద్రాసు నగరానికి మంచినీరు, నెల్లూరు జిల్లాకు నీటివి ఈ ప్రాజెక్టువల్ల సప్లయి చేయడానికి వీలుగా తమిళనాడు ప్రభుత్వం సహకారంతో అమలు జరపడానికి అప్పటి ఎ.ఐ.సి.సి. అధ్యక్షుడు శ్రీకామరాజుతో స్వర్గీయ సుబ్బారెడ్డి ప్రయత్నించగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అడ్డం తగిలారని కూడా ఆరోపించారు.

ఆంగ్ల భాషాబోధనలో శిక్షణ తరగతులు

సెకండరీగ్రేడ్ టీచర్లకోసం కర్నూలులో నిర్వహణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, ఆగస్టు 13— సెకండరీ గ్రేడ్ టీచర్ల నవీన పద్ధతులలో ఆంగ్ల భాషా బోధన చేయడానికి వారికి తగినంత తర్ఫీదు ఇవ్వడానికి ఇక్కడి 40 రోజుల పాటు శిక్షణ తరగతులను నిర్వహించారు. శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా జరిగిన సభలో కర్నూలు జిల్లా విద్యాధికారి శ్రీ ఎ. నాగేశ్వరరావు శిక్షణతరగతులలో తర్ఫీదుపొందిన సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయులకు పీడ్యోలు పంపిణీ చేశారు. శ్రీ యుతులు డి. రాఘవాచారావు, ఎ. నంజప్ప ప్రసంగించారు. శ్రీ గజపతి నాయుడు వందన సమర్పణ చేశారు.

సంధ్యాల అడవులలో టేకు కలప జప్తు

కర్నూలు జిల్లా అటవీ శాఖాధికారి శ్రీ అన్వర్ హుస్సేన్ సిబ్బంది తోడ్పాటులో సంధ్యాల అడవుల డివిజనునుంచి లారీలో అక్రమంగా రవాణా అవుతున్న బదువేల రూపాయలు విలువచేసే టేకు కలపను (గ్రీన్ టేకు లాగ్స్) పట్టుకున్నారు. టేకు కలప అక్రమ రవాణాగురించి దర్యాప్తు జరుగుతున్నది.

కర్నూలు జిల్లా వ్యాయామ సంఘం

కర్నూలు జిల్లా జడువులు ఎత్తుట, శరీర దారుఢ్య సంఘం కార్యదర్శి శ్రీ కె. నాగేశ్వరరావు ఇటీవల చేసిన ఒక ప్రకటనలో అక్టోబరు 9, 10 తేదీలలో కాకినాడలో రాష్ట్ర స్థాయిలో జరిగే శరీరదారుఢ్య పరీక్షపోటీలకు జిల్లా తరఫున పాలొనే అభ్యర్థులను ఎన్నిక చేయడానికి వచ్చే నెల 12 వ తేదీన జిల్లా స్థాయిలో పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు.

కాకినాడలో రెండు నాటికల ప్రదర్శనలు

కాకినాడ, ఆగస్టు 13— తూర్పుగోదావరి జిల్లా కలెక్టరు శ్రీ మాల కొండయ్య సమక్షాన "పసహరణాల ఆంధ్రుడు" నాటికను, విజయవాడకు చెందిన శ్రీ ఆంధ్రా వారిన "ఎక్కడినుంచి కాకుల్తారో" నాటికను విజయవాడకు చెందిన "కళాభారతి" వారు ఇటీవల ఇక్కడి రసపట్టణంగా ప్రదర్శించారు.

పాల సేకరణ పథకం

పెద్దాపురంలో కలెక్టర్చే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం, ఆగస్టు 13 — తూర్పుగోదావరి జిల్లా కలెక్టరు శ్రీ లింగం మాల కొండయ్య మైసన్న ఇక్కడ, రాజమండ్రి మిల్కు ప్రాజెక్టు నిర్వహిస్తున్న పాలసేకరణ పథకానికి ప్రారంభోత్సవం చేస్తూ, శాస్త్రీయ విధానాలతో పశు సంపద అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టి "ఫైట్ రెపిల్యాష." (పాడి ఉద్యమం) జయప్రదం చేయవలసిందని రైతులకు సలహా ఇచ్చారు. కృత్రిమ గర్భోత్పత్తి కార్యక్రమం ద్వారా మేలుజాతి పశువుల అభివృద్ధికి కృషి చేయవలసిందని కూడా ఆయన వారికి విజ్ఞప్తి చేశారు.

ఈ జిల్లాలో మేలుజాతి పశుగ్రాస పరిక్రమను నెలకొల్పదలచినవారికి, ముఖ్యంగా అలాంటి తరంపుల నిరుద్యోగులైన పట్టభద్రులకు అవసరమైన పొలాన్ని కేటాయించి, ఇతర సౌకర్యాలను కూడా ప్రభుత్వం కలుగచేస్తుందని కలెక్టరు శ్రీ మాల కొండయ్య చెప్పారు.

పెద్దాపురం పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ ముప్పన రామారావు పాల విక్రయానికి ప్రారంభోత్సవంచేస్తూ పెద్దాపురం, సామర్లకోట మునిసిపల్ ప్రాంతాల్లో, ఇంకా ఎక్కువ చోట్ల పాల విక్రయ కేంద్రాలను నెలకొల్పవలసిందని కోరారు.

రంగంపేట పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ వుండవల్లి వీరవేంకటలక్ష్మీపతిరావు పథకం అధ్యక్షత వహిస్తూ, పాడివరిక్రమను చేపట్టి, దానిని ఉత్సాహంగా నడిపేందుకు పాడి పశువులను కొనుక్కొనేందుకుగాను సన్నకారు రైతులకు ప్రభుత్వం ఉదారంగా ఋణాలు మంజూరుచేయాలని కోరారు.

రాజమండ్రి మిల్కు ప్రాజెక్టు ఇన్‌చార్జి ఆఫీసరు డాక్టరు పై. సాంబశివరావు ప్రారంభంలో అతిథులకు స్వాగతం పలుకుతూ పాల పథకాన్ని వివరించారు.

సామర్లకోట పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ వత్సవాయి సోమరాజు, పెద్దాపురం పురపాలక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ తుల్లా రామారావు, వడిశలేరు పాల ఉత్పత్తిదారుల సంఘాధ్యక్షులు శ్రీ తుట్టగుంట రామారావు ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ గజపతి నాయుడు వందన సమర్పణ చేశారు.

విశాఖ ఫ్యాక్టరీ కార్మికుల సమ్మె

సెలవు ఇవ్వనందుకు నిరసనగా

విశాఖపట్నం, ఆగస్టు 13 — ఐస్సు ప్రమాదంలో మరణించిన తోటి కార్మికుని అంత్యక్రియలకు పాల్గొనడానికి వీలుగా యాజమాన్యం సెలవు ఇవ్వ నిరాకరించినందుకు నిరసనగా మిన్న శుక్రవారంనుంచి "వారత్ హెచ్చిప్లేట్సు అండ్ వెసల్స్" ఫ్యాక్టరీలో వెయ్యిమంది కార్మికులు సమ్మె ప్రారంభించారు. ఈ సమ్మెవల్ల రోజుకు 50 నుంచి 60 వేల వరకు నష్టం కలుగుతున్నదని తెలుస్తున్నది.

ఈ ఫ్యాక్టరీకి ఆగస్టు 21 వ తేదీన కేంద్ర మంత్రి శ్రీ యస్. మోహన్‌కుమారమంగళం శంఖుస్థాపనం ప్రారంభోత్సవం చేయవలసివుంది.

ఎస్. వి. యూనివర్సిటి పరిశీలక బృందం పర్యటన కార్యక్రమం

కర్నూలు, ఆగస్టు 13 — శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటి పరిశీలక బృందం సభ్యులు డాక్టర్ డి. జగన్నాథరెడ్డి (యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్), సిండికేట్ సభ్యులు శ్రీ ఎం. బలరామిరెడ్డి (వాకాటి కాలేజి), శ్రీ డి. భాస్కరరెడ్డి (కర్నూలు మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్).

ఈ నెల 25 వ తేదినుంచి 27 వ తేదీ వరకు నెల్లూరు, ఒంగోలు జిల్లాలలోను, 28 వ తేదీన కడప జిల్లాలోను, సెప్టెంబరు ఒకటవతేదీన కర్నూలు జిల్లాలోను 2 వ తేదీన అనంతపురం జిల్లాలోను మూడు, నాలుగు తేదీలలో చిత్తూరు జిల్లాలోను పర్యటించి ఆయా ప్రాంతాలలోని కళాశాలల నిర్వహణ వ్యవహారాలగురించి కళాశాలల అధ్యాపకులతోను, సంస్థల అధికారులతోను చర్చలు జరుపుతారు.

కడప జిల్లాలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు

కడప, ఆగస్టు 13— కడప జిల్లాకు 1970-71 లో కుటుంబ నియంత్రణం ఆపరేషన్లకు లక్ష్యం 5912 కాగా జిల్లాలో వివిధ శాఖల సహకారంవల్ల 13 వేల ఆపరేషను చేయగలిగినట్లు కడపజిల్లా వైద్యాధికారి డాక్టరు ఎస్. ఎమ్. శెట్టి ఇటీవల ప్రకటించారు.

యువభారతి

హైదరాబాద్, ఆగస్టు 13— స్థానిక యువభారతి ఆవిర్భావోత్సవ కార్యక్రమంలో "కావ్యలహరి" ఉన్యాసమంజరి తృతీయ పుష్పస్థానం ఆంధ్ర సారస్వత పరిషత్ భవనాలలో 15 వ తేదీ సాయంత్రం 5-30 గంటలకు జరుగుతుంది నందితమ్మ నాయని "పాలకాపహరణం" గురించి ఆచార్య దివాకర్ల వెంకటావధాని డాక్టరు సి. నారాయణరెడ్డి అధ్యక్షతన ఉపన్యసిస్తారు. ముఖ్య అతిథిగా హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ అవుల సాంబశివరావు పాల్గొంటారు.

సివిల్ ఏవియేషన్ డిపార్టుమెంటు

హైదరాబాద్ బేగంపేట ఎయిర్‌పోర్టులో కాటరింగ్ ఏర్పాట్లకు టెండర్లు.

టెండరు తీసుకొన్న తేదీనుండి 3 సంవత్సరముల కాలము బేగంపేట ఎయిర్ పోర్టులో కాటరింగ్ ఏర్పాటుకుగాను లైసెన్సు యిచ్చుటకు టెండర్లు కోరబడుచున్నవి.

దేశీ, విదేశీ అభిజ్ఞులు సమసరించి హైదరాబాదు కాటరింగ్‌లో అనుభవముగల వ్యక్తులు రు 4/- చెల్లించి ఎయిర్‌ఫోర్సు ఆఫీసరు, బేగంపేట ఎయిర్‌పోర్టు వారిమండి పొందిన నిర్ణీత పారములని టెండరు 24.8.71 తేదీ లోపు దాఖలుచేయవలసిందిగా కోరడమైనది.

వ్యాపారముచేయు ప్రదేశము, యిచ్చిన లైసెన్సు క్రింద నిబంధనలు, షరతులు, ఇవ్వవలసిన అగ్రిమెంటు ప్రొవిషన్ మరియు లైసెన్సుకు సంబంధించిన యితర వివరములు టెండరుఫారములో జతపర్చారు.

ప్రతి టెండరుతోపాటు ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికేటు, అఫెడ్విట్/లైబిలిటీస్ డిక్లరేషన్, డైరెక్టరు జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్, న్యూఢిల్లీ వారి పేర ఢిల్లీలో ఏ షెడ్యూల్డు బ్యాంకిలోనైనా రు. 100/-లకు (వంద రూపాయలు మాత్రము) ఎర్నెస్టు మనీ డిపాజిట్‌గా డిమాండ్ డ్రాఫ్టు ప్రతి టెండరుతోపాటు జతపర్చాలి. ఈ సొమ్ము ఎన్నికకాని టెండరుదారునకు త్వరలోనే వాపసు చేయబడును.

టెండరు ఫారములు పీలుచేసిన కవరులో పెట్టి, కవరుపై "బేగంపేట ఎయిర్‌పోర్టులో రెస్టారెంట్ అండ్ కాటరింగ్ సర్వీసుకు టెండరు" అని బ్రాంచి శ్రీ జె. ఎస్. దర్, డైరెక్టర్ ఆఫ్ ఎయిర్ రూట్స్ అండ్ ఏరోడ్రోమ్స్ ఆఫీసు ఆఫ్ ది డైరెక్టరు జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్, ఈస్టుబ్లాకు II, రామకృష్ణపురం, న్యూఢిల్లీ-22 వారిపేర పంపాలి.

24-8-71 తేదీ మధ్యాహ్నం గం. 12.00 ల తర్వాత చేరు టెండర్లు ఎటువంటి పరిస్థితులలోను పరిశీలింపబడవు. ఏ కారణము లేకుండానే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను నిరాకరించు అధికారము డైరెక్టరు జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ కలిగివున్నారు. ఈ సందర్భంగా ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

ఇతర వివరములు ఏరోడ్రోం ఆఫీసర్, బేగంపేట ఎయిర్‌పోర్టు లేదా కంట్రోలర్ ఆఫ్ ఏరోడ్రోమ్స్, మద్రాసు రీజియన్, మద్రాసువారి నుంచి ఆఫీసు పనివేళ్లు ఏ రోజునైనా గం.10.00ల నుంచి గం.16.00ల వరకు పొందవచ్చును.

టెండర్లు 24-8-71 తేదీ మధ్యాహ్నం గం. 3.30లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును.

davp 621(68)/71

చిట్ టెండరు నోటీసు

యీ దిగువ సుదిహరించబడిన మార్గములలో పాల సేకరణ కేంద్రములనుండి పాలను రవాణా చేయుటకు నీలు చేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	మార్గము	రాను పోను దూరం ఒక ట్రిప్పుకు	ట్రిప్పులు
1.	వల్లభాపురం — మున్నంగి — పేరకలపాడు — రామచంద్రాపురం — సూతక్కి — విజయవాడ	122	2

టెండరు ఫారములు, షెడ్యూలు, ప్లాంటు మేనేజరు, సంయుక్త పాల పరపరా పథకము, విజయవాడవారి ఆఫీసులో రు. 5-15 పై (అక్షరాల అయిదు రూపాయలు పదిహేను పైసలు మాత్రము) చల్లించి పొందవలయును.

టెండరు ఫారములు మార్చుకొనుటకు వీలులేదు. మరియు వానికొరకు చెల్లింపబడిన సొమ్ము ఎట్టి పరిస్థితులలోను వాపసు యివ్వబడదు.

టెండరు ఫారముతోపాటు (1) రూ. 1 000/— అక్షరాల వెయ్యి రూపాయలు మాత్రము ప్రభుత్వ ఖజానాలో రెవిన్యూ డిపాజిట్టు క్రింద జమచేసిన చలాన (2) పాన్వెస్టీ సర్టిఫికేటు (3) ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికేటును జతపరచవలెను.

టెండరులను ఎట్టి కారణములను తెలుపకయే రద్దు చేయుటకుగాని, అమ్ముగడువును, అందుకొను గడువును, తెరచుటకు విస్తరించిన గడువులను గాని, మరల పేపరునందు ప్రకటింపకయే పొడిగించుటకు ప్లాంటు మేనేజరు సర్వహక్కులు కలిగియున్నారు.

1. టెండ

డీలర్లు కావలెను

గుంటూరు, నెల్లూరు జిల్లాలలో మా ఆస్ఫాల్టిక్ డోర్యా లేకులు వగైరా అమ్ముటకు డీలర్లు కావలెను.

మోడరన్ రూఫింగ్స్ (ప్ర.) లిమిటెడ్,

తాడిమళ్ళ (పోస్ట్), నిడదవోలు (R. S.)

A1 SHAKTI

CATTLE FEED

అధిక పాల ఉత్పత్తికి — తగిన శక్తికి

లక్ష్మీ సార్స్ లిమిటెడ్

వారి "శక్తి పశుగ్రాసము"నే వాడండి!

ఖర్చు స్వల్పము — ఎక్కువ ఆదాయము

పిట్టమినులు, ఖనిజములు, ధాన్యములతో రసాయనిక పద్ధతుల ప్రకారము ప్రత్యేక నిపుణులతో తయారైనది.

ఇది భారతదేశములో పేరుపొందినది. అనేకపెద్దపెద్ద డైరీఫారములలో వాడుచున్నారు

తయారు చేయువారు: లక్ష్మీ స్టార్స్ లిమిటెడ్

నాతరం ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు ఏరియా, హైద్రాబాద్—39, ఫోను: 71361-(4)

బ్రాంచీ: లక్ష్మీ స్టార్స్ లిమిటెడ్

సూరీభవన్, సత్యనారాయణపురం, విజయవాడ-3, ఫోను నెం. 7955

స్టాకిస్ట్: లక్ష్మీ ఏజన్సీస్, 2-1-329/18నల్లకుంట, హైద్రాబాద్-20 ఫోన్ నెం.37672.

సరుకు సరఫరాచేయుటకు ప్రతి ప్రదేశమందును స్టాకిస్టులుకావలయును

నిరాలా

ఆదాయకరమైనది

ఎక్కువ బట్టలను ఉతుకకలదు.

రోజంతా బట్టలను ఉతకడానికి నిరాలా సబ్బులో ఒకే ఒక చిన్న ముక్క చాలు. బట్టలను వరిశుభ్రంచేసే శక్తిని అత్యధికంగా అది కలిగివుండడమే దీనికి కారణం. తెల్లబట్టలను దగధగ మెరిసేటట్టు, రంగుబట్టలను ప్రకాశవంతంగాను చేయగలదు. అతి సున్నితమైన సిల్కు, సింథెటిక్ వస్త్రంతో సహా అన్ని రకాల బట్టలను దీనితో ఉతుక్కోండి.

తుంగభద్ర ఇండస్ట్రీస్ లిమిటెడ్, కర్నూలు

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd Vijayawada-2, Editor : Narla Venkateswara Rao

ముజిబుర్ విడుదలకు కలకత్తాలో ప్రదర్శనలు

సోవియెట్, అమెరికా ప్రభుత్వాల జోక్యం కోరుతూ కాన్సులేట్స్ ఎదుట సినాదాలు

కలకత్తా ఆగస్టు 13 — షేక్ ముజిబుర్ రహమాన్‌ను విడుదల చేయించడంలో సోవియెట్, అమెరికన్ ప్రభుత్వాలు తక్షణమే జోక్యం చేసుకొనాలని కోరుతూ బంగ్లాదేశ్‌కు చెందిన మేధావులు, తదితరులు అయిదు వేలమంది నిన్న ఇక్కడ అమెరికన్, సోవియెట్ కాన్సులేట్స్ ఎదుట ప్రదర్శనలు జరిపారు

"ముజిబ్‌ను రక్షించండి", "యాహ్యా ఖాన్ నుంచి ముజిబ్‌ను విడుదల చేయాలి", "ముజిబ్‌ను వంచనకు గురిచేసిన విషయం చేయాలి", "నేరస్థులపై విచారణ జరపాలి", "యాహ్యాఖాన్‌పై విచారణ జరపాలి" అన్న నినాదాలుగల పతాకాలు పట్టుకొని ప్రదర్శనలు జరిపారు.

"బెంగ్లా", పిచారణ పేరుతో వత్తిడి ఎదికిరాదు. "ముజిబ్‌ను విడుదల చేయాలి" అంటూ నినాదాలు చేశారు

తొలుత ప్రదర్శకులు బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయంవద్ద సమావేశమైనారు. సభకు చిటగాంగ్ వైస్-చాన్సలర్ శ్రీ ఎ. ఆర్. ముల్లిక్ అధ్యక్షత వహించారు.

7 కోట్ల 50 లక్షల మంది బంగ్లాదేశ్ ప్రజలకోగాక ప్రపంచంలోని ప్రజాస్వామ్య వాంఛగల ప్రజలకోసం, ప్రపంచ శాంతి కోసం ముజిబుర్‌ను రక్షించాలని కోరారు.

కలకత్తాకు చెందిన ప్రొఫెసర్ విభుకాంత శాస్త్రి మాట్లాడుతూ, ముజిబుర్‌ను విడుదల చేయాలన్న కోర్కెపై పశ్చిమ పాకిస్తాన్‌లో సామాన్య ప్రజానీకం ఆందోళన ప్రారంభించగలదని అన్నారు.

ముజిబుర్ రహమాన్ కార్యదర్శి బాద్‌షా మాట్లాడుతూ, "ముజిబుర్‌ను విడుదలచేయించడంలో మనం కృతకృత్యులం కాకపోతే ఆయన పరిరక్షించదలచిన దళిత ప్రజానీకానికి మనం సమాధానం చెప్పుకొనవలసి వుంటుంది".

ముస్లిం దేశాలకు 20 మంది ఎమ్. పి.ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 13— ఉపఖండం మొత్తానికి ప్రమాదం తెచ్చిపెట్టే పరిస్థితికి కారణమైన పాకిస్తానీ సైనిక ప్రభుత్వపు ఇస్లాం సిద్ధాంత విరుద్ధమైన చర్యలను గర్హించవలసిందిగా 20 మంది ముస్లిం పార్లమెంటు సభ్యులు ప్రపంచంలోని ముస్లిం దేశాలకు విజ్ఞప్తి చేశారు.

వారొక ప్రకటనచేస్తూ ఇలా పేర్కొన్నారు.

"సైనిక ప్రభుత్వం సాగిస్తున్న అమానుష అకృత్యాలు ఇస్లాం సిద్ధాంతాలకు విరుద్ధమైనవి వీటి పట్ల ఇస్లాం దేశాలు మౌనంగావున్నట్లయితే ఈ ఇస్లాం వ్యతిరేక విధానాలను సమర్థిస్తున్నట్టేనని భావిస్తాం."

బంగ్లా నాయకుల సింహళం పర్యటన

కొలంబో, ఆగస్టు 13— తూర్పు పాకిస్తాన్ విముక్తికి సాగిస్తున్న ఆందోళనకు మద్దతు సంపాదించేనిమిత్తం ఇదరు బంగ్లాదేశ్ నాయకులు రహస్యంగా సింహళంలో పర్యటించిన అనంతరం నేటి ఉదయం ఇక్కడనుంచి బయలుదేరారు.

యాహ్యాతో పాక్ ఆక్రమిత కాశ్మీర్ నాయకుని చర్చలు

పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌కు అధ్యక్షుడనని చెప్పుకొంటున్న సర్దార్ అబ్దుల్ ఖయ్యూంఖాన్ నేడు ఇస్లామాబాద్‌లో యాహ్యాఖాన్‌తో చర్చలు జరిపినట్లు పాకిస్తాన్ రేడియో చెప్పింది.

పశ్చిమ జర్మనీ సహాయం

తూర్పు బెంగాల్ శరణార్థుల సహాయానికి పశ్చిమ జర్మనీ అదనంగా రెండు కోట్ల 20 లక్షల రూపాయల సహాయం చేసింది.

జులై 21వ తేదీ వరకు తమ ప్రభుత్వం 3 కోట్ల 66 లక్షల రూపాయలు విరాళం ఇవ్వగా, ప్రజలు 2 కోట్ల 48 లక్షల రూపాయలు ఇచ్చినట్లు పశ్చిమ జర్మనీ దౌత్య ప్రతినిధి ప్రకటించారు.

ఎడ్వర్డు కెనెడీతో బంగ్లాదేశ్ మేధావుల చర్చలు

కలకత్తా, ఆగస్టు 13— బంగ్లాదేశ్ మేధావులు కొంతమంది నిన్న అమెరికన్ సెనేటర్ ఎడ్వర్డ్ కెనెడీని కలుసుకొని పాకిస్తాన్ సైనిక న్యాయస్థానంలో ముజిబుర్ రహమాన్ విచారణపై మానవహక్కుల సంఘానికి పిటిషన్ దాఖలు చేయాలనికోరి అవకాశాలను గురించి చర్చించారు.

సైనిక న్యాయస్థానంలో రహస్యంగా ముజిబుర్ రహమాన్‌ను విచారించడం మానవ హక్కుల ప్రకటనను ఉల్లంఘించడమేనని మేధావులు స్పష్టం చేశారు.

ఈ ప్రతినిధివర్గంలో ఈ కింది వారు వున్నారు: డాక్టర్ ఎ. ఆర్. మల్లిక్, అమ్రుల్ ఇస్లామ్, డాక్టర్ టి. హుస్సేన్, శ్రీ ముస్తాఫా సర్వర్, డాక్టరు స్వదేశ్ బోసు, డాక్టర్ అషబుర్ హక్‌లు వున్నారు.

వారు రాబర్ట్ కెనెడీకి బంగ్లాదేశ్‌లో పరిస్థితిని గురించి వివరించారు.

ధర్మాల ఎగుమతి అభివృద్ధి మండలి అధ్యక్షుడు శ్రీ ఎ. గప్ప చెట్టియార్ ధర్మాల ఎగుమతులను అభివృద్ధిపరచాలని ఉత్పత్తిదారులను కోరినట్టు మద్రాసు వార్త.

పాకిస్తాన్‌కు చైనా నుంచి నౌకల సప్లయి

ఢాకా, ఆగస్టు 13 — చైనా ప్రభుత్వం నిన్న పాకిస్తాన్‌కు మూడు వాణిజ్య నౌకలను అప్పగించింది. ఇందులో ఒక్కొక్కదాని వాహకశక్తి వెయ్యి టన్నులు.

ఈ సందర్భంలో క్లుప్తంగా జరిగిన ఉత్సవంలో చైనీస్ కాన్సుల్-జనరల్ చాంగ్ యింగ్ పాకిస్తాన్ ప్రభుత్వంతో తాము మైత్రిని కొనసాగించగలమని వాగ్దానం చేశారు

"పాకిస్తాన్‌కు చైనా పీపుల్స్ రిపబ్లిక్‌కు మధ్య మైత్రి దిన దిన ప్రవర్ధమానమౌతున్నది" అని శ్రీ చాంగ్ తన క్లుప్త ప్రసంగంలో ఉద్ఘాటించారు.

బహ్యరాజ్యసమితిలో ప్రవేశానికి చైనా విధించిన షరతులను పాకిస్తాన్ అంగీకరించినట్లు ఆయన వెల్లడించారు.

పాకిస్తాన్ ఈ మూడు నౌకలను వడీలేని అప్పు పద్ధతిపై దాల సరసమైన ధరలకు కొనుగోలు చేసింది. ఈ నౌకలలో జపనీస్ రాయార్లు అమర్చారు.

పాకిస్తాన్ నౌకకు ఫిలడెల్ఫియాలో చుక్కెదురు

ఫిలడెల్ఫియా, ఆగస్టు 13— పాకిస్తాన్ వాణిజ్య నౌకకు నిన్న ఇక్కడ చుక్కెదురైంది.

తూర్పు బెంగాల్ స్వాతంత్ర్య సమరాన్ని బలపరుస్తూ "అహింసా నౌకాదళానికి" చెందిన కొన్ని చిన్న నౌకలు ఇక్కడి రేవును, రేవు మార్గాన్ని ఆక్రమించుకొని, అక్కడ ప్రవేశించడానికి వీలులేకుండా చేయడంతో పాకిస్తాన్ నౌక గత్యంతరం లేక వెనుకకు తిరిగి, బాల్టిమోర్ దిశగా వెళ్ళిపోవలసి వచ్చింది.

మైసూరు కొత్త కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ డి. దేవరాజ్ ఉర్సు రాష్ట్రంలో ఏర్పడిన తీవ్ర దుర్భిక్ష పరిస్థితుల దృష్ట్యా ఈ సంవత్సరం దసరా ఉత్సవాలను నిరాడంబరంగా జరపాలని ప్రభుత్వాన్ని కోరినట్లు బెంగుళూరు వార్త.

ఆకాశవాణి

ఆదివారం ఆగస్టు 15

విజయవాడ

ఉ॥ 6.55 వయోలిన్: విలయవిద్వాంసుడు 8.00 విరామ సంగీతం. 8.30 దేశభక్తి గీతాలు. మ॥ 11.45 చిత్ర తరంగిణి 1.20 చిత్రతరంగిణి. 1.30 రంగవల్లి 2.11 నేదునూరి కృష్ణమూర్తి: గాత్రం 3.10 నాటిక సా॥ 5.30 హైదరాబాద్‌వలె 6.15 మనదేశం-బుర్రకథ విట్టం శత్రుఘ్నరావు, బృందం. 7.15 పంటసీమలు. 7.45 యువ భారతి. కవిగోష్ఠి 9.15 స్పాట్‌లైట్. 9.30 రాగం. తానం. పల్లవి 10.15 భక్తిరంజని-అధ్యాత్మ రామాయణ కీర్తనలు

హైదరాబాద్ - ఎ

ఉ॥ 6.45 కదిరి ఆర్. రంగప్ప: నాదస్వరం. 8.00 దేశభక్తి గీతాలు. 8.30 చిత్రసీమ, 9.00 ఎం.ఎస్ సుబ్బులక్ష్మి మ॥ 1.10 వాద్యగోష్ఠి. 1.30 రంగవల్లి. 2.10 దాలభారతి. 3.10 గయోపాఖ్యానం: నాటిక రచన: కీ॥శే చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులు. సా॥ 5.30 కదిరి ఆర్. రంగప్ప నాదస్వరం. 6.30 ఇల్లూ వాకిలీ. 7.00 అనగ, అనగ-కథాత్మిక. 7.15 ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిగారి స్వాతంత్ర్య దినోత్సవ సందేశం. 7.30 చిత్రసీమ. 8.00 ప్రసంగం. 8.15 చిత్రసీమ. 8.30 సమస్యా పూరణం. 8.45 లలిత సంగీతం. 9.15 ప్రగతి పథం! రచన. సంగీతం: ప్రయాగ నరసింహశాస్త్రి సమర్పణ: పాలగుమ్మి విశ్వనాథం, పాలాసు వారు: పి సుబ్బారావు ఎం. కృష్ణరంగం. పి. చెంగల్వాచారి. పి. శారదాదేవి సుసర్ల పద్మావతిలక్ష్మి.

హైదరాబాద్ - బి

ఉ॥ 8.00 యువవాణి. 9.00 ఘజల్ 9.30 బద్రోం కెలియే. 10.00 జె. వి. ఎస్. రావు: బయార్. మ॥ 2.00 వాద్యసంగీతం 2.20 ఫిల్మిగానే. 2.30 బ్వాలియాం. సా॥ 5.30 యువవాణి. 8.05 స్వరం. 8.35 సుగమసంగీత్. 9.00 ఫిల్మిగానే. 9.30 నవరంగ్.

మద్రాసు-ఎ

ఉ॥ 7.30 సంగీత పాఠం. 7.45 వేదారణ్యం వేదమూర్తి: నాదస్వరం. 9.30 మెల్లిసై. మ॥ 12.04 సూర్యకాంతి. 12.50 లలితసంగీతపాఠం. 1.00 ఎల్. కృష్ణన్. 2.10 రాజేశ్వరీ రంగనాథన్: గాత్ర 3.04 నాటిక (తమిళం). 4.04 రుక్మిణీకృష్ణస్వామి వీణ. 4.30 మనక్కాల్ నటరాజ అయ్యర్. 5.04 రుక్మిణీ కృష్ణస్వామి:వీణ. సా॥ 6.30 ప్రసంగం (తమిళం). 6.45 చిత్రగానం. 7.30 వ్యవసాయదారులకు. 8.30 స్వాతంత్ర్యదినోత్సవ సందేశం. 8.45 పద్యసంగీతం. 9.15 మెల్లిసై 9.30 విదుంబికెట్టవై: సమర్పణ: ఎం. జి. ఆర్. విర్యహరణ: ఎస్. లీల. 10.30 హిందుస్థానీ సంగీతం.

మద్రాసు — బి

ఉ॥ 8.00 విరామసంగీతం. 8.50 అట పిడుపు సమర్పణ: ఉదోదయం 11.04 కళారంగము. 11.32 పూమలై. మ॥ 12.40 వాద్యసంగీతం. 1.04 పాశ్చాత్య సంగీతం. 1.30 ఇద్దరు అమ్మాయిలు — సంక్షిప్త శబ్ద చిత్రం సమర్పణ: ప్రొడ్యూసర్స్ కంబైన్స్ సా॥ 6.05 మద్రాస్ ఎ వ 6.30 మనక్కాల్ నటరాజ్ అయ్యర్ 8.15 పాశ్చాత్య సంగీతం 9.15స్పాట్‌లైట్ 10.00పాశ్చాత్యసంగీతం.

ప్రజల ప్రేమతో ప్రసిద్ధిచెందిన పనివాళ్ళతానూ పార్టనర్సుతానూ ఫ్రెండ్సుతానూ, ప్రేమ్యులుగా ప్రగతిపథంలోపయనించే పాపులర్ మామార్టు వచ్చేనెలలో పిలుస్తున్నాం..

సంపూర్ణ ఆరోగ్యం పొందండి

శాస్త్రీయ పద్ధతి శస్త్ర చికిత్స లేకుండా పూర్ణ ఆరోగ్యాన్ని పొందుటకు స్పెస్పెషలిస్టును సంప్రదించండి. (20 సంవత్సరాల అనుభవం)

డా॥ రాయ్ (గవర్నమెంటు రిజిష్టర్డు) నీరసము నరముల బలహీనత చికిత్స ద్వారా నయం చేసుకొని మీ వైవాహిక జీవితాన్ని సుఖవంతం చేసుకోండి. నరముల బలహీనతను మందుల ద్వారానే కాక ఎలక్ట్రిక్ చికిత్సవల్ల కూడా నయం చేయబడును.

సంప్రదించువేళలు ఉ॥ 8.00నుండి 1.00 గంట సా॥ 4.00 నుండి రాత్రి 9.30 వరకు

రాయ్ మెడికల్ హాల్

బ్రాంచి ఆఫీసు మొదటి అంతస్తు, గాంధీనగరం. (అలంకార్ టాకీస్ ఎదుట) విజయవాడ-3

హెడ్ ఆఫీసు: మొదటి అంతస్తు. సెయింట్ మేరీ రోడ్ (మనోహర్ టాకీస్ పక్క) సికింద్రాబాద్ (ఫోను 72184).

యార్క్‌షైర్‌తో భారత క్రికెట్ జట్టు పోటీ

రెండవ రోజు ఆటకు వానవల్ల అంతరాయం

హెడింగ్లీ, ఆగస్టు 13 — ఇక్కడి భారత, యార్క్‌షైర్ జట్లమధ్య జరుగుతున్న మూడు రోజుల క్రికెట్‌పోటీలో నిన్న రెండవ రోజున వర్షం విపరీతంగా పడటంతో రోజు మొత్తంమీద 105 నిముషాల ఆట మాత్రమే సాధ్యంకాగా ఆట డ్రా అయే సూచనలు కన్పిస్తున్నాయి.

ఇంగ్లండు జట్టు నిన్న మూడు వికెట్ల నష్టానికి 137 పరుగులు చేసింది.

తొలుత భారతజట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 145 పరుగులకు ఆలౌట్ అయింది.

రోజంతా ముసురు ముసురుగావుంది. ఆట అంటే రెండు జట్లలోను ఎవరికి ఉత్సాహం కన్పించలేదు. ఇందుకు తగినట్టుగా భారత జట్టు ఫీల్డింగ్ ఘోరంగావుంది.

Where there's good taste, you'll find

SOVEREIGN WHISKY

Manufactured by:
KHODAY INDUSTRIES PRIVATE LTD.
10, 1st Main Road, Gandhinagar, Bangalore-9.

KD-189

డిస్ట్రిబ్యూటర్లు: మెస్సర్స్ వినాయక్ వీర్ & వైన్ స్టోర్సు హైద్రాబాద్



REMCO

టేబుల్ ట్రాన్సిస్టర్

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ట్రాన్సిస్టర్ నిర్మాతలు, జపాన్‌లోని తోషిబా యొక్క సహకారముతో మనోహరముగా స్టయిల్ చేయబడిన గెయిషా తయారుచేయబడుచున్నది. ఉత్కృష్టమైన ఈ 'సెన్సిటివ్' సెట్, మీడియమ్ మరియు షార్ట్‌వేవ్ బ్యాండ్‌లలో అన్ని స్టేషన్లను అందుకొంటుంది. అందముగా డిజైన్ చేయబడిన గెయిషా స్పష్టముగా, చక్కగా, బిగ్గరగా వినిపించ చేస్తుంది. ఇంకా ఏమిటంటే, దాని వెల కూడా తక్కువ.

గెయిషా-3 బ్యాండ్లు 8 ట్రాన్సిస్టర్ల మోడల్ లోపల నిర్మితమైన ఏరియల్ మరియు ఇయర్ ఫోన్, బ్యాటరీ ఎలిమినేటర్ల కనెక్షన్ల కోసం జాక్‌లు కలిగినది.

అది పనిచేయుట మరియు దాని వెల వలన దానిని చూడగానే, ఈ అందమైన గెయిషాను కొనవలెనని ప్రతి వ్యక్తికి అనిపిస్తుంది.

వెల: రూ. 310 మరియు అమ్మకపు పన్ను అదనము.

రెమ్‌కో రేడియోలు

స్పష్టమైన శబ్దమునకు సాటి లేనివి

రేడియో & ఎలెక్ట్రికల్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ లి. మైసూరు రోడ్, బెంగుళూరు.